చందాలు ముందే చెల్లించాలి

సంవత్సరానికి	రూ. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విదేశాలకు	[illegible]
అదనపు సంచికకు	10 పైసలు

మూడు నెలలకు కన్నా తక్కువ చందా పంపబడదు.

గోలకొండ పత్రిక

Regd. 1929 102003 సంపాదకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regn. No. H. 97

సంపుటం 9 సంచిక 189 • • హైదరాబాదు సోమవారము 25-7-1966 • • 4 పేజీలు 7 పైసలు

పి. యస్. పి. జాతీయ కార్యవర్గ సభ్యత్వానికి శ్రీ కామత్ రాజీనామా

న్యూఢిల్లీ, జులై 24: లోకసభలో పి. ఎస్. పి. ఉపనాయకుడు పార్టీ పార్లమెంటరీబోర్డు చైర్మన్ శ్రీ హెచ్. వి. కామత్ నేడు పి. యస్. పి జాతీయ కార్యవర్గంలో పార్లమెంటు బోర్డులోని తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ప్రజాసోషలిస్టుపార్టీ రాబోవు ఎన్నికల్లో కమ్యూనిస్టు స్వతంత్ర, జనసంఘ, ముస్లిం లీగు పార్టీలతో పొత్తుకుదుర్చుకోకూడదని జాతీయ కార్యవర్గం నిర్ణయించింది ఈ నిర్ణయానికి విరుద్ధంగా శ్రీ కామత్ తన రాజీనామాను సమర్పించాడు. అయితే శ్రీ కామత్ తన వ్యతిరేక అభిప్రాయాన్ని వెల్లడించాలని సమావేశంలో కార్యవర్గ సభ్యుడు శ్రీ పీటర్ ఆల్వారిస్ పట్టుబట్టినట్టు కూడా తెలుస్తున్నది.

వెనుకబడిన తరగతులకు ప్రత్యేక సౌకర్యాలు కొనసాగాలి

ఆర్థికాభివృద్ధిచెందిన వర్గాలతో సమానస్థాయికి వచ్చేవరకు అవసరమని శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, జులై 24

సమాజంలోని అభివృద్ధి చెందిన వర్గాలతో సమాన స్థాయికి వచ్చే వరకు దేశంలోని అన్ని వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం సమకూరుస్తున్న విద్యాపరమైన సౌకర్యాలు కొనసాగాలని నేడిక్కడ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉద్ఘాటించారు.

శ్రీ సంజీవయ్య ఇక్కడ జరుగుతున్న అఖిలభారత హరిజన, వెనుకబడినతరగతుల సమావేశములో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. ఈసమావేశానికి కేంద్రమంత్రి విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రారంభోత్సవంచేశారు. దేశం నలుమూలలనుండి వందకుపైగా ప్రతినిధులు సభకు హాజరైనారు.

శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకుచెందిన ప్రజలకు అంజూభూములను పంచిపెట్టాలని కోరారు. వారిని దోపిడీనుండి రక్షించి స్థాయిని వృద్ధిచేయడానికి గృహనిర్మాణానికి స్థలం, సహకార సంఘాలు, అభివృద్ధిశాఖల స్థాపనకు అవకాశాలు కల్పించాలని అభిప్రాయపడ్డారు.

శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రసంగిస్తూ హరిజనులు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేస్తున్న సంస్థలకు ఒక కేంద్ర సంస్థ వుండాలని ఈ వర్గాలవారు తాము ఏర్పాటు చేశారు.

అన్ని విధాల వెనుకబడిన వారందరినీ మనస్తత్వాన్ని విడనాడి దేశపురోభివృద్ధి ఇతర వర్గాలతోపాటు పాటుపడాలని ఉద్బోధించారు.

ఆ తరువాత శ్రీ మొరార్జీదేశాయి ఉపన్యసిస్తూ హరిజనులు, వెనుకబడిన తరగతుల ఆర్థిక-సాంఘిక పరిస్థితుల అభివృద్ధికి ఉద్దేశించిన సమయోచిత కార్యక్రమాన్ని రూపొందించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మహాత్మాగాంధీ తమ జీవితకాలంలో హరిజనుల పురోభివృద్ధికి విరామంలేని కృషి చేశారని. ఆయన ఆశయాల సాధనముగా గాంధీ శతజయంత్యుత్సవము (1969)లోగా దేశంనుండి అస్పృశ్యతను సంపూర్ణముగా పోగొట్టాలని శ్రీ దేశాయి కోరారు.

కేంద్రప్రభుత్వ హరిజన శిక్షణ పెన్షన్ శ్రీ భగత్ జమీందార్ అధ్యక్షోపన్యాసమిస్తూ హరిజన యువకులను సమీకరించుటలో, పోలీసు శాఖలో భర్తీ చేసుకోవడములేదని ఫిర్యాదు చేశారు.

ముందమర్రి ప్రాంతములో అరాచక శక్తులు

(మా విలేఖరి)

కొత్తగూడెం, జులై 24

ముందమర్రి రాంకిష్టాపూర్, బొగ్గుగని కార్మికులపై ఇటీవల కొంతమంది అరాచక శక్తులు, భూస్వాముల సుద్దతులతో దాడిజరిపి దౌర్జన్యచర్యలు జరిపినవారు. విక్రయాలు చెల్లించేవారిని వ్యాపారం చేసుకునేవారిని కూడా హింసించారు. ఈప్రాంతంలో శీఘ్రమైన అశాంతివర్ధనట్లు ఆంధ్ర వడ్డీ కారి కుజ్జారుసంఘం ఐ. ఎన్. టి. యు. సి. శ్రీ టి. నారాయణయ్యానాయక్ ప్రెసిడెంట్‌గారి అధ్యక్షతన 10.7.66న జేడీకి జరిగినది అందులో పైన పేర్కొన్న దౌర్జన్యకారుల పట్ల సత్వరమే చర్యతీసుకోవలసినదిగా కోరుతూ శ్రీ అరూరి రఘురాములు ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

ప్రభుత్వప్రకటనలపై 10 శాతం సర్‌చార్జి చెల్లింపు

ఆగస్టు 1 నుండి

న్యూఢిల్లీ, జులై 24

వార్తాపత్రికలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలపై శాతాన్నుబట్టి 10శాతంవరకు సర్‌చార్జి అదనంగా చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఆగస్టు 1 నుండి ఈ సర్‌చార్జి చెల్లింపు వర్తించగలదని తెలుస్తున్నది.

రూపాయి విలువ తగ్గింపు దృష్ట్యా దిగుమతి చేసుకోబడుతున్న న్యూస్‌ప్రింటు కాగితంపై ప్రతి టన్నుకు రు. 80 అధికంగా ధర పెరిగింది. ప్రభుత్వం ప్రతిటన్నుపై విధిస్తూ వచ్చిన రెగ్యులేటరీ డ్యూటీ రూ. 60, కస్టమ్స్ డ్యూటీ రూ 60 ఇకపై పూర్వమే రద్దుచేయబడినాయి. వార్తాపత్రికల పరిశ్రమ ప్రభుత్వాన్ని కోరుతూ మీదట ప్రకటనలపై సర్‌చార్జి చెల్లింపునకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

ముఖ్యంగా చిన్నతరహా పత్రికలకు ప్రభుత్వం ఆధారంగా ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించడానికి కూడా కృషి జరగగలదని ప్రభుత్వ ప్రకటన పేర్కొంటున్నది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అమ్మకాల్లో వృద్ధి

బొంబాయి, జులై 24

గడచిన పాలుగేళ్ళలో ప్రభుత్వ ఆధిపత్యములో వున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వ్యాపారంలో అమ్మకాలు రు 6 కోట్ల నుంచి రు 16 కోట్లకు పెరిగింది ఫిల్లింగ్ స్టేషనులు సంఖ్య 550 నుంచి 2528 వరకు పెరిగాయి.

1962-63 నుండి 1965-66 సంవత్సరాలలో దేశములోని ఆయిల్ మార్కెట్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషను 4 శాతం నుండి 30 శాతము వరకు పెరిగినట్లు కార్పొరేషను సమీక్ష చూపుతున్నది.

61-62లో వచ్చిన రు. 4 లక్షల నష్టము నుండి 65-66 నాటికి 4-5 కోట్ల లాభం వచ్చినదని. మూలధనం 8 కోట్ల వరకు పెరిగినదని కార్పొరేషను మార్కెటింగు విభాగము ప్రదర్శించిన పురోగతం తెలుపుతున్నది.

గడచిన పాలుగేళ్ళలో ఇండియను ఆయిల్ కార్పొరేషను సాధించిన ప్రగతి అత్యంత గమనార్హమైనదని బోర్డు తెలుపు. ప్రాంతీయ స్థాయిలో కార్పొరేషను చైర్మన్ శ్రీ పి. ఎ. గోపాలకృష్ణ అన్నారు

"ఇండియను ఆయిల్" 1959లో చిన్న సంస్థగా స్థాపించబడి 62 జిల్లా మార్కెటులోకి వచ్చింది అయిన ప్రకటన.

అమెరికా వియత్నామ్ విధానానికి తాయిలాండ్ సమర్థన

వాషింగ్టన్, జులై 24

దక్షిణ వియత్నాం ప్రజలకు తోడ్పడటానికి అమెరికా స్వీకరించిన బాధ్యతకూ, ఉత్తర వియత్నామ్ సయిన్యిక లక్ష్యాలమీద అమెరికా బాంబుల దాడులకు తాయిలాండు ప్రభుత్వ తన ఆమోదము తెలుపుతున్నదని తాయిలాండు రాయబారి సుసీమ్ నిమ్మన్‌హెమిండా ఇటీవల వయిట్ హౌసు పద్ర పత్రికా విలేఖరులకు చెప్పారు.

తాయిలాండ్ ప్రధానమంత్రి కిట్టికాచార్ ప్రెసిడెంటు జాన్సన్‌కి పంపిన లేఖ సారాంశము ఇదేనని రాయబారి సిమ్మన్ హెమిండా అన్నారు. అగ్నేయాసియా ప్రజల స్వేచ్ఛా పరిరక్షణకు గట్టిపని పడుచుచేయకపోతే వారిలో మనవట్ల విశ్వాసము సన్నగిల్లుతుందని మరచిపోరాదు' అన్నారాయన.

"శాంతియుత పరిష్కారానికి సమస్త ప్రయత్నాలూ జరగాలని. అయితే దక్షిణ వియత్నామ్, మిగతా ఆగ్నేయాసియా ప్రజల స్వేచ్ఛా పరిరక్షణకు గట్టిపని పడుచుచేయకపోతే వారిలో మనవట్ల విశ్వాసము సన్నగిల్లుతుందని మరచిపోరాదు' అన్నారాయన.

జనరల్ బాలాజీ నియామకం

పౌరరక్షణ వ్యవస్థ డైరెక్టరు జనరలుగా

న్యూఢిల్లీ, జులై 24

విగ్నల్ అధికారు ఇన్ చీఫ్ మేజర్ జనరలు ఆర్. యన్. బాలాజీ పౌరరక్షణ వ్యవస్థ డైరెక్టరు జనరలుగా నియమించబడ్డారు. ఆయన నేడే తమ కొత్త పదవిని స్వీకరించారు [illegible] వర్మను మేజరు జనరలు హోదాకు ప్రమోటుచేసి శ్రీ బాలాజీని స్థానంలో నియమించారు.

మేజరు జనరలు బాలాజీ 1937లో సైన్యంలో కమిషన్‌డ్ ఆఫీసరుగా చేరి పదవ్వ పరిహద్దు ప్రాంతంలో పని చేశారు సైన్యంలో ఆయన అనేక ఉన్నత పదవులు నిర్వహించారు. వాషింగ్టన్‌లో ఆయన జాలుగేళ్ళ పాటు మిలటరీ అటాచీగా పనిచేశారు. మేజరు జనరలుపర్మ సిగ్నల్సుదళం లోనూ, యితర దళాలలోనూ ఉన్నత పదవులు నిర్వహించారు. ఈ యన టర్కీలో మిలటరీ అటాచీగా పని చేశారు.

పరపతి హామీ పథకం:

అర్హతగల బ్యాంకుల సంఖ్య 463 కు పెరుగుదల

చతుర్థ ప్రణాళికలో గ్రామీ, చిన్నతరహా పరిశ్రమలకు కేటాయింపు స్వల్పం

న్యూఢిల్లీ, జులై 24

కేంద్ర సహకార బ్యాంకులూ లైసెన్సు పొందిన నాన్ షెడ్యూల్డు బ్యాంకులనూ, లైసెన్సు పొందిన ప్రాథమిక సహకార బ్యాంకులనూ పరపతిహామీ పథకముక్రింద ఆగస్టు 1, 1966 నుంచి ఆమోదించబడిన ఋణ సహాయ సంస్థల జాబితాలో చేర్చగలరని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ చిన్నతరహా పరిశ్రమల శాఖలకు సమన్వయ సంఘం 18వ సమావేశంలో మాట్లాడుతూ చెప్పినారు

వ్యాపారాభివృద్ధి సంఘము సభ్యుడు శ్రీ యస్. జి. చార్లీ, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖలో ఉపమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా, రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నరు డా॥ బి. కె. ముఖర్జీ, కేంద్రీయ పారిశ్రామిక సమితి సంస్థ అధ్యక్షులు శ్రీమతి అచ్చమ్మజ్ఞానయ్య అధ్యక్షులు గ్రామ పరిశ్రమల కమిషన్ అధ్యక్షుడు శ్రీ యు. యస్. ఛేర్ ఈ సమావేశానికి హాజరైనవారిలో కలరు. పైన పేర్కొనబడిన అర్హతగల బ్యాంకులన. ఇప్పటి 17మంది ఇప్పుడు 463 కు పెరిగినదనీ, ఒకవేళ అప్పుగా యిచ్చే మొత్తానికి హామీ ధనాన్ని కూడ రు. 1 లక్షను చిరు 2 లక్షలకు పెంచారనీ, ఈ హామీ యివ్వడానికి కేంద్రం చర్చలు సాగుతున్నాయనీ శ్రీ సంజీవయ్య చెప్పారు, ఇప్పుడు అప్పుగా యిచ్చే మొత్తంపై వేయి రూపాయలకు విధి చదానికి బదులుగా ఒకశాతమును విధి చదానికి నిర్ణయించారు. ఈమార్పుల ఫలితంగా, చిన్నతరహా పరిశ్రమలకు ఈ బ్యాంకులు పెచ్చు మొత్తాలను అప్పుగా యివ్వడానికి వీలౌతుంది.

చిన్నతరహా పరిశ్రమలకు చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో కేటాయించిన రు. 264 కోట్లు సరిపోవనీ, గత 10 సంవత్సరాలలో చిన్నతరహా పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినందు, పైన పేర్కొనబడిన మొత్తం సరిపోదనీ, ప్రణాళికా రచనా సంఘములో యీ విషయమై చర్చలు సాగించాలనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

పరిశ్రమల విస్తరణశాఖ అధికారుల లోపం ప్రైవేటు రంగంలోనూ, విదేశీయులలోనూ ఒక్కొక్క సమగ్ర శిక్షణ కేంద్రాలను నెలకొల్పాలనీ, శిక్షణ కేంద్రాలలో యిప్పటికి 122 మంది శిక్షణ పొందారనీ, ఈ శాఖకు సంబంధించిన పథకాలు యివ్వటానికి స్థాయీ సంఘాన్ని యేర్పాటు చేశారని కూడా శ్రీ సంజీవయ్య చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖలు నిర్వహిస్తున్న పాంతీయ వృత్తి శిక్షణ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి జాతీయ వృత్తి శిక్షణ మండలి ఆధ్వర్యంక్రింద తెచ్చారనీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి ఈ మండలి 49 కేంద్రాల నిర్వహణ బాధ్యతను స్వీకరిస్తుందనీ, కూడ శ్రీ సంజీవయ్య చెప్పారు.

కేంద్ర సంస్థగా సంక్షేమ పథకాలు అధ్యక్షులు శ్రీమతి అచ్చమ్మజ్ఞానయ్య చర్చలో పాల్గొంటూ తమ రాష్ట్రాలలో ఆర్థిక పురోభివృద్ధి పథకం క్రింద నెలకొల్పిన ఉత్పత్తి యూనిట్లకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. మూలధనాలు మినహాగా

ఎరువులు సకాలంలో సరఫరా చేయాలి

శ్రీ యం. రాంగోపాల్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 24

మర్రి పరిశ్రమలలో ఎరువులు సరఫరా చేయవలసి పక్షంలో వ్యవసాయదారులు ఇబ్బందులకు లోనుగావలసి వస్తుందని శాసన సభ్యులు శ్రీ యం. రామగోపాలరెడ్డి నేడు ప్రకటించారు

ఆంధ్రప్రదేశ్ కుటుంబకల్యాణ పథకాలకు సంబంధించిన ఎరువులు సరఫరా అవుతాయని ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి శాసనసభా తీర్మానాలలోను, పత్రికా ప్రకటనల ద్వారానూ హామీ ఇచ్చారు అయితే ఇంతవరకు హామీ మొత్తంలో 10% కూడా అందలేదు.

ఉదాహరణకు జహీరాబాద్ జిల్లాలో వ్యవసాయ దారులకి ఎకరానికి కనీసం ఒకటిన్నర బస్తాల ఎరువు కావలసివుంటే ఆరు ఎకరాలకు ఒకబస్తా చొప్పున సరఫరా చేశారు.

వర్షాలు సకాలంలో కురియకపోవడం వల్ల పంటలు చాలావరకు దెబ్బతిన్నాయి. ఎరువులు సకాలంలో సరఫరా కాకపోయి మిగిలినవంటి కూడా పోతుందని శ్రీ రామగోపాలరెడ్డి తమ ప్రకటనలో హెచ్చరించారు.

గుడిపల్లిలో కుటుంబ నియంత్రణ

నల్లగొండ, జులై 24

దేవరకొండ తాలూకాలోని గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జులై 20న కుటుంబ నియంత్రణ ఉద్యమము క్రింద గృహిణులకు సాధారణ అమర్చబడినాయి.

ఈ ఆరోగ్య శిబిరంలో డా॥ (శ్రీమతి) వాణి ఆనందరావు అధ్యక్షతన శిబిరంలో మహిళలకు లూప్‌లు సమకూర్చారు.

ఆ తర్వాత కుటుంబ నియంత్రణ అవసరంపై డా॥ జి. వి. శ్రీ రామారావు ప్రసంగించారు.

శ్రీ మోహన్ రావు, డా॥ జి. వి. యస్. వాగభూషణరావు కూడా ఉపన్యసించారు.

ప్రభుత్వ విధానాలలో మార్పు లేదని ప్రధాని వివరణ

రానున్న కాలములో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 24

ఇతరపరకూ అవసరిస్తున్న ప్రభుత్వ విధానాలలో ఎట్టి మార్పులూ లేవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు.

అసలే ఆర్థిక పరిస్థితి గడ్డుగా వుంటే ఇది చాలదన్నట్లు విదేశీ దురాక్రమణను ఎదుర్కొనవలసినది. విదేశీ సహాయము అగిపోయింది. వర్షాభావం కూడా వచ్చి పడిందని ఇదువల్ల, ఆహారపదార్థ తెస్తుంటే తెలిసినా రూపాయి మారకం విలువను తగ్గించక తప్పలేదని ప్రధాని చెప్పారు.

మన స్థితిగతులలో ఇక్కట్టులను ఎదుర్కొని ముందడుగులో వాలని ఉద్బోధించారు,

కాంగ్రెసు ప్లీనరీ పార్టీలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ విషయాన్ని చెప్పారు.

పార్టీ జనరల్ కౌంసిల్ సమావేశానికి ముందు కార్యవర్గ సమావేశము జరిగింది

ఈ సమావేశాలలో. ప్రధాని తమ విదేశీ పర్యటనానుభవాలను వివరించారు.

కాశ్మీర్ వివాదము యెడల సోవియటు వైఖరి మారలేదనీ. తాష్కెంటు ఒప్పందం ప్రకారము భారత దేశం తీసికొంటున్న పలు చర్యలను సోవియటు హర్షిస్తున్నదనీ ప్రధాని చెప్పారు.

పాకిస్తాన్ అటు సోవియట్ యుండి, ఇటు అమెరికా నుండి సహాయాన్ని పొందుటకు ప్రయత్నిస్తున్నదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

కార్యవర్గ సమావేశములో శ్రీ మధుర్ మిశ్రాలకు పాకిస్తాన్ సహాయము విషయము ప్రస్తావించారు.

సరిహద్దు ప్రాంతములో కొండజాతి ప్రజలను రెచ్చగొట్టుటలో పాకిస్తాన్‌కు భాగమున్నదనీ మిశ్రాలకూ సాగాంతరూ ఆయుధాలు ఇస్తూ తిరుగుబాటుకు ప్రోత్సహిస్తున్నదని హోం మంత్రి శ్రీ నందా చెప్పినట్లు తెలియవస్తున్నది.

అధ్యక్షులు వాకర్, టిటోలనూ, ప్రధాని లోగిన్‌ను కలుసుకొన్నదీ పరస్పర అభిప్రాయాల అవగాహనకు మాత్రమేనని ప్రధాని వివరించారు,

తమ విదేశాంగ విధానములో మార్పేమీరాలేదని కూడా ప్రధాని చెప్పారు.

రానున్న కొద్ది మాసాలలో ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా వుండవచ్చని కూడా ప్రధాని హెచ్చరించారు.

ఖైదీలుగా చిక్కిన అమెరికా పైలట్లు

యుద్ధ నేరస్తులుగా పరిగణించమని హోనాయి ప్రకటన

హోనాయి, జులై 24

పట్టుబడిన అమెరికా పైలట్లను యుద్ధ నేరస్తులుగా పరిగణించమని ఉత్తర వియత్నామ్ ప్రకటించింది.

వీరిని యుద్ధ ఖయిదీలుగా కూడా పరిగణించరు. వియత్నాం ప్రజలకు కీడుచేసిన నేరస్తులుగా మాత్రము పరిగణించబడతారు

అమెరికా పైలట్ల విచారణకూడా వాయిదా వేసినట్లు ఉత్తర వియత్నామ్ ప్రభుత్వము సోషలిస్టు దేశాల రాయబారులకు తెలియ చేసింది.

కొంగోలేని 'కిసంగానీ'లో సైనికపోలీసుల తిరుగుబాటు

కొందరు ఉన్నత సైనికాధికారుల మరణం

కిన్షాసా, జులై 24

కిసంగానీ నగరంలో (స్టాన్లీవిల్లి) నేడు కటాంగా సైనిక పోలీసులు తిరుగుబాటు లేవదీసి ఆ నగరాన్ని వశం చేసుకున్నట్లు ఆలస్యంగా చేరిన వార్త చెప్పుకొస్తున్నది.

ఈ తిరుగుబాటు వార్త వినగానే కాంగో ప్రధాన మంత్రి లియోనార్డు ముంబా ఆ తిరుగుబాటు సయినిక పోలీసులతో చర్చలు జరపడానికి హుటాహుటిన కిసంగాని నగరానికి విమానంలో వెళ్లారు.

నగరంలో తిరుగుబాటు జరిగిన తర్వాత పరిస్థితి ప్రశాంతం గావుంది

తిరుగుబాటు జరిగేముందు ఈ సయినిక పోలీసులు సయినిక ప్రధాన కార్యాలయంపై మోర్టార్లతో దాడిచేశారు. ఈ దాడిలో ఈ సయినిక పోలీసులు కర్నల్ జోసెఫ్ దానియల్‌ను చంపివేసినట్లు తెలుస్తున్నది.

కిసంగాని సయినిక ప్రధాన కార్యాలయంలో మాజీ కమాండర్‌గావున్న ముంబాపయి ఇక్కడి సయినికులకు మంచిగౌరవముంది. అందువల్ల ఆయన మరణించగా నగరంలో విమానములో దిగారిద్దారు.

ఈ సయినిక పోలీసులు జీతాలు పెంచమని తిరుగుబాటు లేవదీశారు. మొదట నగరాన్ని వీళ్ళు స్వాధీనము చేసుకోగానే కిసంగాని, కిన్షాసా నగరాలమధ్య వార్తా సంబంధాలు తెగిపోయాయి కిసంగాని రేడియో పని చేయడం మానివేసింది

ఈ నగరంలో 800 మంది కిరాయి తెల్ల సయినికులు పనిచేస్తున్నారు వీళ్ళు కాకెల్లి కమ్, ఫ్రాన్సుకు చెందినవారు.

పరిశ్రమల శాఖ

ఎగుమతి ప్రోత్సాహకాలు

హైదరాబాద్, జులై 24

ఎగుమతి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకం ప్రకారం ఎగుమతి చేసిన సరుకుల విలువలో 10 శాతం వరకు ప్రోత్సాహకాలు ఇవ్వబడతాయి. ఈ పథకం ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తుంది.

ఈ పథకం ప్రకారం ఎగుమతి చేసిన సరుకుల విలువలో 10 శాతం వరకు ప్రోత్సాహకాలు ఇవ్వబడతాయి. ఈ పథకం ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తుంది.

వారంరోజుల్లో విద్యుచ్ఛక్తి కోత సడలింపు

శ్రీ జె. వి. నర్సింగరావు వెల్లడి

హైదరాబాద్ జులై 24

రిజర్వాయర్‌లలోకి నీరు ఇప్పటి మాదిరిగానే ప్రవహించడంతో సాగితే ఒక వారం రోజుల తర్వాత ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి కోతపైనున్న ఆంక్షలను తొలగించడం సాధ్యం కావచ్చని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ జె. వి. నర్సింగరావు నిన్న ఇక్కడ వెల్లడించారు.

విద్యుచ్ఛక్తి పైఆంక్షలను పరిశీలించి పాటించేందుకు రామారావు వివరాలు శ్రీ నర్సింగరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాక్స్ డి. తుంగభద్ర హైడల్ రిజర్వాయరులో నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నదని ఇక ఆంధ్ర ప్రాంతాలకు మొత్తం 160 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభ్యంకాగలదని ఆయన చెప్పారు

పూర్తిస్థాయి 50శాతం విద్యుచ్ఛక్తి కోతవున్న వాటికి సడలింపు ఆశించింది

ఇక తెలంగాణలో 80 శాతము విద్యుచ్ఛక్తికోతమాత్రం ప్రస్తుతము కొనసాగుతుంది.

గోదావరి జిల్లాలలో నిర్బంధ విద్యావిధానం

హైదరాబాదు, జులై 24

ప్రస్తుత విద్యాసంవత్సరంనుంచి పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ పంచాయితీసమితి జిల్లాలో నిర్బంధ విద్యావిధానం అమలులోకి వస్తుంది.

తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం మునిసిపాలిటీ పెనుగొండపంచాయితీ సమితి జిల్లాలోను, పుంగనూరు తాలూకా గ్రామాలలో కూడా నిర్బంధ విద్యావిధానం అమలులోకి వస్తుంది.

ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం

ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నట్లు స్వతంత్రపార్టీ ప్రకటన

మద్రాసు, జులై 24

జులై ఇరవై యైదవతేదీన పార్లమెంటు సమావేశములో కమ్యూనిస్టులు ప్రవేశపెట్టదలచిన అవిశ్వాసతీర్మానాన్ని స్వతంత్ర పార్టీ అంగీకరించదని ఒకవేళ అది ప్రవేశపెట్టబడితే ఓటింగులో పాల్గొనదనీ స్వతంత్రపార్టీ పార్లమెంటరీ పార్టీ ప్రకటించింది

స్వతంత్రపార్టీ కూడా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు నోటీసుఇచ్చింది జాబితాలో కమ్యూనిస్టుల తీర్మానానికి ప్రథమస్థానం దీని తీర్మానానికి రెండవ స్థానం లభించింది

ఆర్థిక పరిస్థితులమీద ప్రభుత్వమే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టదలచింది గమనార్హం, ఎన్నికలలో కాంగ్రెసును ఓడించుటే తమపార్టీ లక్ష్యంగమనార్హం ఉద్దేశ్యాన్ని చేసినట్లు శ్రీ మసానీ పత్రికలవారికి చెప్పారు.

బడ్జెటరచనకు వి. యస్. పి. యస్. యస్. పి.ల నిర్ణయం

లోకసభలో అవిశ్వాస తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదించినా, దానికి బలపరచుటకు సంయుక్త సోషలిస్టు పార్టీలు నిశ్చయించాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వర్ణోత్సవ ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 24

హైదరాబాదులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఆవరణలో మాతకము నిర్మించబడిన స్వర్ణోత్సవ పెవిలియన్‌కు శేషయ్యం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ వి. టి. దేశాయి ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం శ్రీ దేశాయి అతిథి పోటీల విశేషలకు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీమతి వి. టి. దేశాయి హైదరాబాదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఆటగాళ్ళకు 'లంచ్' ప్రదానం చేశారు.

నవజీవన మహిళా కళాశాలలో

వి. యు. సి. కి ఉచిత బోధన

హైదరాబాదు, జులై 24

రాంకోటలోని నవజీవన మహిళా కళాశాలలో వి. యు. సి. (వి. వి. సి) లో చేరే విద్యార్థినులకు తువిద్యాసంవత్సరమునుండి ట్యూషను లేక స్పెషల్ ఫీజులు లేకుండానే ఉచిత విద్యా బోధన చేయబడుతుందని మహిళా నవజీవనమండల్ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరా యుద్ధవీర్ ప్రకటిస్తున్నారు. దరఖాస్తులు పెట్టుకున్నవారు కళాశాలనందు రేపటిలోగా తెంస్వాడెటు శ్రీ సాగర్ లాల్‌గుప్త లేక ప్రిన్సిపాలు శ్రీ సురేంద్ర ప్రసాదు కలుసుకోవలసి వుంటుంది.

అజ్ఞాత నాగా నాయకత్వంలో మార్పులు

కలకత్తా, జులై 24

అజ్ఞాత నాగా నాయకత్వములో మార్పులు జరిగినట్లు తెలియవస్తున్నది.

అజ్ఞాత నాగ ప్రభుత్వ విదేశాంగ మంత్రి ఇసాక్ సాను తొలగించినట్లు నమ్మకంగా తెలిసింది.

ఈ సంవత్సరం భారత ప్రధానితో సంప్రదింపులకు వచ్చిన నాగా ప్రతినిధి వర్గంలో వీరూ ఉన్నారు.

మధ్యే మార్గాన్నను సరించాలనే ఖుగాటోనుకి వీరు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

విద్యావిధానం ప్రవేశపెట్టారు,

తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం మునిసిపాలిటీ పెనుగొండపంచాయితీ సమితి జిల్లాలోను, పుంగనూరు తాలూకా గ్రామాలలో కూడా నిర్బంధ విద్యావిధానానికి అమలులోకి వస్తుంది.

మహారాజి గంగాదేవి

మధురా విజయం-కవితా మాధురి

(శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి)

(ఆదివారం సంచిక తరువాయి)

ఒకటి, రెండు అధ్యాయములలోని అన్ని వర్ణనలకన్న స్త్రీల చిత్త వృత్తులూ, శృంగార విహార క్రీడలూ, స్త్రీల సహజ కళాప్రజ్ఞత, దాని వలని దంపతులు పొందు జీవిత నిర్మలానందము మొదలగునవి ఎట్టి శృంగారైక ప్రధాన కవులనూ దీటుకొనవలసిన విధముగా వర్ణించ రసమును విజయ ప్రదముగా యెన్నిపారులు చదివినా తనివితీరని తీరున కవయిత్రి వర్ణించినది. శాస్త్రిగారు మా మూల రచయిత్రి కీర్తి తమ అనువాదములో చిర జీవత్వమునే ప్రకటించినారు. అందువలన యీ వాసవదత్త కవయిత్రి కవితా మాధుర్యము చూపెడి సందర్భములలో దొరకినచోట మూల శ్లోకమూ శాస్త్రిగారి పద్యములూ చూపుచూ దొరకనిచోట శాస్త్రిగారి పద్యములె చూపితి. అయినను భావములలో మార్పిడి లేనందున కవయిత్రి భావపా వైదగ్ధ్యతను పాఠకులకు గ్రహింపవచ్చునని భావించితి.

గంగాదేవి (కవయిత్రి) పద్యపైభవ అయిన పట్టపాపిని! కవన జేసెనోగా? కవిత్వమునకు పగ్గోద్యిగ్గుత పనికిరాదని, "....నతి: రూపము లేని పతిపోలె; నిర్దోష యయ్యు రుచింపద అగుణ వాణి" అని అంటుంది. అట్టి కేవల వాచ్యకవనము రుచికరం గా జాలదనుటుంది.

ఈ కావ్యమున అగ్ని రసములను ఆయాయి ఘట్టములలో పాదర్శోచిత మగనే పరమరసుడిచేయుముగా ప్రతి కావ్యకతముగ వర్ణించబడినది. ప్రథమ, ద్వితీయ, అధ్యాయములలో శృంగార రసపద్యములను వర్ణించు పట్టు-పశృంగార కవిశేఖరునికి తీసిపోకుండ్కొట్టు చోట స్త్రీల హావ, భావ, విలాస, పరవ, శృంగారములూ, స్త్రీలహజ గుణ ప్రవర్తనలూ అద్భుతముగా వర్ణించినది.

1. విజయ నగర రాజధాని వర్ణనలో, "అస్పుట శేఖరణుల నటులాలకలు వలగ్న పార్శ్వ్య చారుధాని విషమం అగు సంకర బుద; పయోధరోత్తేదం బుల పరిరోధి చుచు దురు. శాస్త్రి, కాటిల్య, శార్యణులు మాత్రమ్ పుట్టి పద్మ కటులకు చతోదరు ప్రవేశ బులయిందు పాడుకొ యుండి స్థాన బంధుల వేరికి దీర్పలని పయో..."

2. గర్భవతులవ అశేష్టల వర్ణించు పట్టులలో కవయిత్రి తీర్పు కల్పనాశక్తి అమోఘము యథార్థము వలసినచో-పని ఎంతకు చాలదు? "గర్భతమున వలరారు పర్భకునకు వేల బాలించు శీలము నేర్పె నొక్కొ వృత్తిశాస్త్రాదాన మందలి జేలి చక్రం! నిలిమిలెమ పాత్రిపు పకిన మిన్న!"-

ఇది బుక్క భూపాలుని భార్య (రచయిత్రి అత్తగారు) వీరకంఠ గర్భవతిగా ఉండినప్పటి శాస్త్రి వర్ణన. గర్భవతుల సహజ్ఞప్తుల దృశ్యములు కాంతకు మాత్రమే అనుభవైకసాధ్యములు గదా?

మహాకవి కాళిదాసు కుమార సంభవములో పార్వతీదేవి యౌవన అవిర్భావ దశావర్ణనలో:—

"మధ్యేన పాదేవి విగ్న పద్య పతి తమం చారు జఘన జాలా ఆరోహదార్థం నవయౌవనేన కామస్య పోపా మివ ప్రయుక్తం!" అని అమె నడుముమీది మూడుమడుతలూ మన్మథుడు యెక్కుటకై యౌవనము కిల్కించిపట్టి మెట్ల వరుస వలె నున్నది" అని వర్ణించగా; గంగాదేవి గర్భవతి వర్ణనలో యితోధిక అనుభవజ్ఞత కలుగుతూ—

"నడుమి సౌభాగ్య గంధేళ దాపరేళ యైన వనరోమరాజి దా వలరె: లోన దాగి యున్నట్టి తేజో విధానమునకు పైన కావున్న కాల సర్వజ్ఞనంగి!"- అని నవరోమరాజి వరువ కాల సర్వాకృతి గలిగి వున్నదట! ఏమో! గర్భంలోని శిశువు కావలా కయున్నట్లు వర్ణనట ఆ రోమరాజి కనే ఉంటుంది. ఈ వర్ణనా ప్రాధాన్యం పాఠక ఉపైక వేద్య మితోధికము.

8 శృంగార రస వర్ణనలలో స్త్రీ పురుషుల సహశయుల యౌవనాది ఋతాది వివిధ వర్ణనల పట్టులలోనూ కవయిత్రి తన రసజ్ఞతాపరిపూర్ణతా ప్రకటనకు ప్రకటపాదుకగ కనుగానే చూపెట్టినది. భర్తయైన వీరకంఠరాజుల యౌవన దశా వర్ణనల సందర్భములలో:-

(1) "తల్లి పిల్లెమ కాటి పేరమము లలిగ కాట మన వాటమై; మదరతులు నవద కుంటి కుంభాన్ కాయో కుచ యుగ మ వెలి బంక యత్త మిల్లెడు వెరవు తోం!"—నట!

(2) "పాంచాదాన రాగ రంజిత చంచదమ్ హృదయ పర్మ వంశిత మవ భూ మీంచదు సుకు (భర) హల్ల కాంచిత రుంచద శిరోపహతయంబు పంచి కడు మించెన్;"—అట!

4. స్త్రీలలోని సహజ గుణ ప్రవృత్తులెంత సహజంగా వర్ణించినదో చూడుడు! తెనుగు ప్రబంధ కవులందరూ కేవల కాముక హృదయులు వంకుచిత భావుకులని వేలుపెట్టి చూపుట ఒక పెద్దరకమై పోయినది కదా? మరి స్త్రీ కవుల విషయమునో?

"కామిత పాహాపాచరణ గాధ దురంధరలంగజాతమా యామయ శృంగ్యశ్రీ. లవర్ధపరంపర, ఉన్నదాంధ చేతో మృగ బంధ పాగురలు, దోషమయాంకుర కుంజ భూములా కామలు; బుద్ధిమంతులగు వారలు వారల విశ్వసింతురే?" అన్న ఒక కవీశ్వరుడు "స్త్రీజాతి చిత్తం పురుషస్య భాగ్యం—" దేవో పజా వాతి జలోమనష్యః?" అని అన్నారాను మాటలను ప్రకటించితే యీ మహాకవి కుంద బిందువు కొట్టినట్లుగా బుద్ధిమంతులగు వారలు వారల- స్త్రీలను విశ్వసింతురే? అని చాటింది.

5. గ్రీష్మఋతు వర్ణనలో తన భర్తయైన వీరకంఠరాయలకు:—

"....మరియు రాత్రి ముఖంబుల మల్లెపూలు ముడువ కడు సురభిళము లౌ పూవు లోర్ల కచ భరంబులయందు ముఖంబు జేస్తు ధీర వరు నెమ్మనం బలికృష్ణమయ్యె!" పట!

కలహంసల ధ్వనులకు బోలిన ఈ ఉపమానములలోని పరవశత్వము చూడుడు: "పరమల దరి విహారంబెసు హారి భూమిని కాలి తాండియల మొరవ పవన్ స్వర మ గళ తూర్యము వా పడుగను కహ్లారకుల కళారవ మెసగెన్"

6. స్వరశేష అనంతరపు స్థితి వర్ణించుచూ

"....కవ గ్రహణ పూర్వక వరి చుంబ ముల సధర ప్రవంచేదన మరిత పేయుచున్న అవ్వాధు యుతి విశ్వాసము వ్యు దాచిపోని, రోషము దెచ్చుకొని, యెరవి కనులతో చురచుర జూచెట!

"గలిత కంచుక లజ్జ వళ ప్రవణ బు నుత్త మౌక్తిక హార మనోహరంబు యౌవనోన్మత్త కుంచ కైవ కొమల స్తన యుగం బయ్యె పరవతి చలి మందు!"

రోగిని రోగమునూ సూటిగా ఎరిగిన డాక్టరమ్మ ఈ కవయిత్రి!

7. భర్త- వీరకంఠని రసికత్వమూ, శృంగారమూ వలా వర్ణించి దో చూడుడి:

"పలకై రతివిత్రాయ పద్మోగించి మతి మన్న జ ఉతి పతిని ప్రవ; రాతడు పులకింపం బూపబూయగ లోయి అవిన్న పులకిత హస్తలైరి; తగిన రాగంబున దర్పకు పాడుచో కడబడి కిఖువరిక్రములు గొ రి; భూమికుపై గుడవోడి అల్ల మడకించి, అ కెమ్మట దలగు టరయ రైరి; కిరకిరంబులు మోయ మేఖలలు కలగ పరములు చిక్కువడ, లులితాల కయి.

తొడరి రతి ఖేద ముయ్యెం తోడ గరచి, కెలంగన చిన్న వోయిరి కెంపవలుపుడు!"

8. (కవయిత్రి తోడి కోడళ్ళతో కలసి) దేవేరులుద్యాన వనమున కున మావనయ సందర్శనపు వర్ణనల సొంపులు చూడుడు:—

"....చిరిమెదను కరవ ముంచెల్వ! యరిరేవకము, వనవ సొరభ మె చి వదల చరి పెంట జడ! కెంపు మామి కేసరము ఇంతిరో! కోరము కెయు నీ కెమ్మోవిం తగు పై రుచి మాపి .. "...కమ్మ తెమ్మెర లిందు కాంత! పైరొ: తొవ్వె కమ్మ తిరను వచ్చి వం దిరగ లోతులవ!"

భర్త-వీరకంఠుడు (తన) పట్టమహిషుల తోడి జ క్రీడల వర్ణనలోనిది కుతులు (1) జాహ్నవి యుగముల పడువ కెంపు మొరి చలిక కుచ పోరు బి జలౌ దాంగొని, నీక లాంట పేర్చెరు కైకవమున వలిపె పురుషాయి తోపదేశంబున్నవతి!

ఆదానలకు తన వేర్పుతున్నట్లు మోసముచేసి వీరకంపడు పట్టపు హిషులకు (తనకు గూడ వేమొ) పురుషాయి తోపదేశము చేశాడట!

(2) అవనీ కుచదళిలాపిత్రై పలిం మొ డజ్జా కి పైకల్లనొ క్క పదూటి ముఖ మార్థ్యపత్మ మదుదాతం దే.లో అయ్యె! వాధవు లీలావలిలావ వాదిత కరోప్పం గాగ సంస్కృష్టయై సవతుల్ కన్గొన గౌగలించెంది మత్స్య కాశ్రద కళువన్

(3) పాద పర్యంబులపై బడి పొరలాడి యుత్సంగ తలముల యందుటు దాటి నీవి బంధము తోడి కెంపుల కెగ్గ కాశి. వాళి చక్రంబు రంధ్ర బు దాశి, ఉత్తుంగ కుచ తటు లొంపి యుద్ధతి హాగి,

కంధర పీచి దోర్యుగ మొసగి, ఘన సీంతైన శిరం మవు మైకొనదాల్చి ముఖ చంద్ర బింబంబు ముద్దుకెట్టి; అలకాంగుడగొని కెందెవంబు పూర్ణ ముతరములేని రాగ రసాను భవము అదరు చుంబులు పవరాడు! స్మరు కారి కగ్గమై వ్రుస్థ పారవశ్యము మెండ!

మవ కవి శశిజ్ఞాను "అమర్తాహి ప్రవృత్తి: పవదాన చేతవా కేతేమ అ అనగా గంగాదేవి స్మరుకారి కగ్గమై నపుడు పారవశ్యం అధికం అగుచుంది మరి!

(4) ఒక కాంతమెడమైన పభతమము దత్యుత్కాత్మునై రెప్ప ప్రవాల్ప లాప్లేవ గొంటకన్న మనోవ్ వేర్ర యొక్కర్తు పొల్లుగ భూధరణాము పై పలిం మల్లో రంబుగా అల్లి; అ ఆక యుగ్మము మొగుర్పశేపె కవిపో వంబూరిట పయ్యాటలోన్ భర్త ఒక శార్యవటిమిది పభతకా లను తడేర దృష్టితో చూస్తుం డగా ఇంగి. మె చూచి పహాచలే! ఉపాయం అలోచించి అతనిళ్ళకిళ్ళుచెల్లి చూడకుండుటకు కట్లు మాయించిందట

(5) "రతి విప్ర బుద్ధ అలకేశ రాగపటుల అధర మమ ము పయన మరుణాత్మ మనగత కలాము లాట మానరంచి మేనీ పతి మదిరెక్కి మెచ్చుకొ ఆయె"

ఈ పద్యంలో నిభావ పటిమరాయలు అగగ్నాధ పడిపోతుంటే ఒక శ్లోకభావంతో యేకీభవి చకున్నది. అగ వ్రాధు డు తన "రవ గంగాధర"ములో ఒక రతి కత్తె వాంక సముఖంలో తన గుప్త క్రీడలను చాచుకో యత్నించగా వాయిక గురులు గుర్తించి చీవాట్లు పెట్టుకుంది. అనంతర్యంలో:-

"పశ్యేచ్చుయత చందనం స్తనతట ; నిస్పష్టగా గోధరో; వేశేదూర మరణవే; పులకితాంగ్యాకి లేమ్యంతర ; మిథ్యాదాంగి! దూతి! కాధవకాన ప్రాజ్ఞా పీదాగమే వ పీ ప్రాతువిశోగకవి, నవునన్ పాంధవ స్యాత్మ తిరం"

అని వాయిక చెలి. తెలు తిడుతుంది ఆక్రీడలూ రతి క్రీడకూ అనేష్టలో కారతమ్మవు గుట్టు యీశ్లోకములో ధ్వనిస్తుంది. స్నానమాగ్రమున కళ్ల రెప్పలు కాటుకు, స్తనతటములగంధ మవూశా, కిర్రిదిపెంది రాగమూ. పంటిమీద పుళ్ళు లాపోవు అన్నభావం ఈశ్లోకంలో నిచ్చివ్యా. ఈ వ్యంగ్యం కయిత్రి ఆకర్షిణలను అవన్నీ పోయిన వటువుగా. కాని ఆలంకారి కి కేశ పదిరి అకిగిందనడంతో అమవో రాజు ఆరాణి కల్లలో ఆలక్రీడపేర యేమేమి కీడలు ఆడినారో! కయిత్రి భావము అనుభవ కలిష్టమైనది కదా? అ గీరించవలసి దే కదా?

(6) పదకుల అవతం పంబులు కడువడి రాణ్ ప్రవాహము వెలివెట్టెన్ కడమైన ఆంతులే యు నొడ గూడుకె శుక్రకుల దొరగు మద్యుత్తుతోన్? ఈపద్యం వైదగ్ధ్యము విజ్ఞులకు అమ కాకము

(7) చికుర బియమనముంయందు చిగురు దోడ్లు ధౌత పరిధానముల చుట్టి కరుల యందు తత్త దభిమిత పద మంత్రముగ జాచి కాము పేశి సమంగ పరాజ్ఞ! పూ: ఇళ్లలో దేవేరులు తెల్లనివస్త్రములు కట్టుకొంటున్నారట. అవి అతి పవిత్రం. వాళ్లను చూస్తూ కాముపేశి తిని అమలిన్నాడట వీరకంపడు (భర్త) తపస్యములో "...తత్త్వరభిత పదం అంత్ముగ జాచి అన్నవ కిత్తలోని తత్పుల్లము-* భిమత పదము అనెడివాని స్వారస్యములకు కతోధిక విస్తరణ మవసరమవ కొందును.

అలీరాది విహారములతో వగలగడపి రాత్రి అ పూపుటళ్ళలోని భాగ విలాసానుభవాల వర్ణనలో :—

1. ప్రవళ్ళాని హంబువం గమకిని ఇ ధుడు పంతావ మత్సధిరం మ్మాత్మవహించి అంత పరా వ్యాపకగము లొంది అ పరమెల్లన్ మాపెక; సలగుం పవోత్పత్తి వ్యమ్మంచి అ పరియున్నగ్గాం పేరుత్తముల ఉ వ్యాతుల్ పరంబ ప్రముల్ ఉత్తమలైన పరి ప్రవర్తనలోని మధ్యేపధ్య మార్పులు అ బ్రహ్మాకు కూడా చూడలేంకతి అశ్చర్యము కవనట! ఈతరాం తీర వ్యాపాన్ని

సవ చైనా వింతలు:

మావో 'సింహాసనం' ఆక్రమించడానికి లిన్ పియావో ప్రయత్నాలు

లిన్ పియావో క్రమముగా "మావో" స్థానాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని కొత్తగా అందిన సమాచారము బట్టి తెలుస్తున్నది. మావో కంటె లిన్ పియావో అభిప్రాయాలకే అధిక ప్రాధాన్యము ఇస్తున్నారని మావో అభిప్రాయాలకే అధిక ప్రాధాన్యము ఇవ్వడాన్ని బట్టి ఈ విషయము స్పష్టం అవుతోంది. ఆ దరూ లిన్ పియావో అభిప్రాయాల దృష్ట్యా మావో సిద్ధాంతాలకు కొత్త భాష్యము చెప్పుకోవలసి వస్తున్నది. ఇలా చెయ్యనివారి యొక్క ఇవుగా తోడి చివరి పాహిత్రి లోకమరయగాక.

రాత్రిపూట చల్లని వెన్నెలలో కవ రాజు భార్యయై గంగాదేవి (కవయిత్రి) ఆరాధి వ్యక్త చేయుచుని అడుగుతాడు. ఇపుడామె వర్ణించిన పట్టులోని పట్టుచూడండి! సమయము రాత్రి! చల్లని వెన్నెల! భర్త పర్యంకంలో పరుండియుండి ఆకసు కోరక మీద (కవయిత్రి) రేపన రాత్రివర్ణన ఇది!

1. చాల కాల బుకువచ్చి చలువకడోర గట్టిగా తూపు దెప పొత్తిగ్గొగలించి, కరవళ బుల తన పియోగముపైన తిమిర కేటిక నొగి చిక్కుతీసి తొర్పె! చాలా రోజులకు ప్రేమపి అయిన తూర్పుదెసను చంద్రుడు కౌగలించుకొని చేతిగోళ్ళతో ఆను లేప్పటి పియోగ కారణముగా పర్వతపు చీలికే అదేడలోని చక్కను తీసివాడట! భర్తవద్దకే దూరంగా వెళ్ళియుంటే స్త్రీ అలాగాడములు కడకు అడకూడా చిక్కుకోవి వేసికోలేదవ్ భారతీయ పతివ్రతలు గర్భకము. శృంగారంగా పద్యంచెప్పినా ఇంతటి వీతిలోధిక్కరిస్తే కవయిత్రి వర్తమాన భారత పాహాపాలకులు ఇలా చెయ్యనివారి యొక్క ఇవుగా తోడి చివరి పాహిత్రి లోకమరయగాక.

రాత్రిపూట చల్లని వెన్నెలలో కవ రాజు భార్యయై గంగాదేవి (కవయిత్రి) ఆరాధి వ్యక్త చేయుచుని అడుగుతాడు. ఇపుడామె వర్ణించిన పట్టులోని పట్టుచూడండి! సమయము రాత్రి! చల్లని వెన్నెల! భర్త పర్యంకంలో పరుండియుండి ఆకసు కోరక మీద (కవయిత్రి) రేపన రాత్రివర్ణన ఇది!

1. చాల కాల బుకువచ్చి చలువకడోర గట్టిగా తూపు దెప పొత్తిగ్గొగలించి, కరవళ బుల తన పియోగముపైన తిమిర కేటిక నొగి చిక్కుతీసి తొర్పె!

చాలా రోజులకు ప్రేమపి అయిన తూర్పుదెసను చంద్రుడు కౌగలించుకొని చేతిగోళ్ళతో ఆను లేప్పటి పియోగ కారణముగా పర్వతపు చీలికే అదేడలోని చక్కను తీసివాడట! భర్తవద్దకే దూరంగా వెళ్ళియుంటే స్త్రీ అలాగాడములు కడకు అడకూడా చిక్కుకోవి వేసికోలేదవ్ భారతీయ పతివ్రతలు గర్భకము. శృంగారంగా పద్యంచెప్పినా ఇంతటి వీతిలోధిక్కరిస్తే కవయిత్రి వర్తమాన భారత పాహాపాలకులు ఇలా చెయ్యనివారి

(2) బాపవాళా సుదృశ్యశేశ వలపం శెంచి, కరములు సుజాచి, కుమారిని కనంవావి చిత్తజాని మామ యామి వి చిత్తము గొవ! నవ్వు రెదు కమిశకనమ్మకెల్ల!

(8) కరముల మా టి మాటిగాటు గాటుగా నాగి కొన్నుచున్ మధ్యా (రదకి రాగియై: శి) కై వెడగలు చేసె గాని, అ వ్యామ పశ్చివశా పడియ చాటి లోపదదయ్యెర్ధిగ! కరుణుల పశ్యమిట్టిందయ - తప్పా రించిన, మంచి చేసవన్.

ఇక్కడ కామాక్షుడి దేష్టల వేలు పెట్టి చూపుతూ కవియైన శ్రీధర్మము కలపుకొనుటలను ప్రాధాన్యత పవిత్రతల బోధ గనువార్త్తను (1). కాం పదాన యమానకు కవనమ గలవి

కొంత వేంద్రం బంగిగి తెమ్మ కొనవా యేమె? కాయున్న వియోగుల కాల్పు పెట్లు? తొవం వెలయించు కరములు తుహిన కరుడు?

ఈ చంద్రోదయ వర్ణన పదగ్రంథములోనే ఒక గర్వ మున్నది అని పద్య రూపమునవే ఉంటియుండిన పాహిత్రి ప్రియులకు కుతూహలము చేకిగొనవలసి యుండిన భాగము చంద్రోదయ వర్ణనలో కవయిత్రి యొక్క పరిశీలనా శక్తి స్థానుత్వమూ పరిశీలనాశక్తి వైదగ్ధ్యమూ, అన్నియు ప్రస్ఫుటముగనుమ. శబ్దపరమలోని మచ్చను వర్ణించు పట్టు! :-

"....కమ తమ భాగము లెచ్చు గ్గుగు లేపడ గయిగొంటై అ ప్రాశాంధనులుంచిన మిల్లిగటయో (చం ద్రుని నిని మచ్చకువమానం) . ఇ ప్పరంబు ఇవి ప్రకటిన చిలుకయో కూడ దధరుడు గావ తద్వర్ణకమో, అ ప్రతి ము కంటి పుని కావ పలుయో కల కమనపేర కాడుకొ యెంటు!, కరిశిరోమణి గగు నీ సత్పతి హృదయ మండలము పరిశుద్ధమగుట ధ్యానయోగ బుద: లచిపోయిన మహాగ్రాత అనవ మ అనుగ నుండ!... పజ్ఞాతరం బున పరిపూర్ణమగు కలవ బున కోడి అమృతమూర్తి యగు మామ మాటున దాగి గు మైన లోకమెల్లి చీకటు సేయు శృంగరయోని అంగర్భాయ కావోవు! కాబట్టి వెన్నెలయను తేర బూదుసూరమలో మోరి మే పి మండి రాంగతకేవ? — దయా రమన వాపాయము గూర్చు చూపుతో తన ఉపాధ్య దేవతయగు అగదంబన్ని హిత డయె. ఉగ్రదేమి సేయు? లోకమేమి సేయు? యోగవ తురెల్ల రని మెచ్చు బాగము తత మతము విశిష్టాద్వైతము (కవయిత్రి రాలు కాలపైన్ద మతావలం బులే కదా? ఇ పనయోగి పి యోగి శర్దము కు పి ప్ర మించుక శిన్నమైనను అర్థ మొక్కటియు .... !

(ఇంకా వుంది)

చైనాలో విద్యావిషయంలో కొత్త ఆంక్షలు

ఈరోజున చైనాలో ప్రతి ఒక్కరు విద్యా సంస్థలలో ప్రవేశించటానికి వీలు గాదు.

స్థానిక అధికార సంస్థలు ఎన్నికచేసి సిఫార్సు చేసి పంపితేనే చైనాలో విద్యాసంస్థలలో ప్రవేశ పెట్టుకుంటారని, చైనా పత్రికలలో ప్రచురించిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. పెకింగు ప్రభుత్వము రోజురోజుకూ ఇలా ఇంకా ఎక్కువ మంది వాయకులను పరిచేస్తూ ఉండడముతో ప్రజలలో తీవ్ర అసంతృప్తి ప్రబలుతోంది.

సాధారణముగా పెకింగు పురపాలక సంఘములో పార్టీ కార్యకర్తలనూ, పాలక సిబ్బందినీ, పార్టీ కార్యదర్శులు, విశ్వవిద్యాలయాల అధ్యక్షులు, కళాశాలల ప్రధాన అధ్యాపకులు, ప్రచారము పత్రికా రచన విద్య, సాంస్కృతిక రంగాలలో పని చేస్తున్న పార్టీ కార్యకర్తలు ఇతర అధికారులు, పార్టీ కేంద్ర సంఘములో మా ఇతర సంస్థలలో ఉన్న అధికారులు, విద్యావేత్తలు, రచయితలు కళాకారులు, చిత్ర నిర్మాతలు, దర్శకులు, నటులు మొదలైన వారిని ఇలా పార్టీ వ్యతిరేకులని పేరుపెట్టి పరిశీలించడం జరుగుతున్నది. ఇలా వ్యతిరేకులలోనూ రెండోరోమా ఇతర పార్టీ సభ్యులే కాలలోనూ తీవ్రముగా విమర్శించడం జరుగుతుంది. ఆకస్మాత్తుగా ఇలా ఆయా పదవులనుంచి తొలగిస్తారు. కేవలం అగ్రనాయకులకు గురియైన పెద్దలకు ఎటువంటి పదవులుకేవి సందర్భాలలో వారిపై బహిరంగముగా దుమ్మెత్తి పోసి వారిలో తెగకెలుపు చేసుకోవడము జరుగుతుంది.

పెకింగు పెద్దల అగ్రనాయకులకు గురియై ఇటీవల తీసివెయ్యబడ్డ 65 మంది చరిత్రలూ పరిశీలిస్తే ఈ తీసివేత ఎలా జరుగుతున్నదో స్పష్టము అవుతోంది. ఈ 65 మంది కూడా ఎప్పుడో ఒకప్పుడు ఉన్నత పదవులలో ఉన్నవారే వీరందరూ మావో సిద్ధాంతాలపట్ల ప్రతికూలమైన విశ్వాసము కలవారే. కాని ప్రస్తుతము అధికారములో ఉన్నవారికి వీరంటే ఇష్టము లేకపోయే పరిస్థితి వచ్చింది. కేవలము పదో వర్గానికి చెందిన ఒకరంగం నిపుణులైన వారిని కాక అనేక రకాల వర్గాలకూ, రంగాలకూ చెందిన వారిని ఇలా తీసివెయ్యడము జరిగింది.

పాంగుపైలోని సంగీత కళాశాల అధ్యక్షుడు మావో మ ప్రకటనమా "తూర్పున అరుణోదయము" అనే గేయానికి కొత్త కాలము ప్రకటన బహుళ ప్రచారం కలించింది. వీరైనా బహిరంగ సమావేశాలలో "మావో దర్శనము" ఇచ్చే సందర్భాలలో ఆయన రాకకు ముందు ఈ గేయము కచ్చితంగా పాడేవారు. కాని ఇప్పుడా గేయముపై నిషేధము. "సంఘ వ్యతిరేక." "విప్లవ వ్యతిరేక" కాలు అనుచు అందులో కన్పించినట్టు పెకింగు పెద్దలకు. అందుకే ఆ గ్రేయ కూడని, ప్రసిద్ధ సంగీత విద్యాసంస్థలో అయటకు గెటారు. చైనా జాతీయ గీతము ప్రజా విప్లవ కుప్రవిద్యకవి. చైనా వాటర్ సంఘము అధ్యక్షుడు అయిన తిపిన్ హోన్‌కుకూడా ఇటువ టిగతే పట్టింది. ఇలాగే ఎప్పుడు చైనా అంతా గొప్ప చలన చిత్రాలుగా పేరు సంపాదించుకొన్నవి ఈవాడు చూడ రాదని అయి పోయాయి. ఆ యా చిత్రాల దర్శకులూ, పాటలూ మాటలూ రాసిన కవులూ పార్టీ పెద్దలు ఇప్పుడు వరో కుటిసాకు చెప్పి తీసివేస్తున్నారు. ప్రతిభా రచయితలను ఎంతో మందిని ఇలా తీసివేశారు. పీపుల్స్ డైలీ పత్రికలో పని చేసే వారే ఈదుమారములో ఎగిరిపోయ్యారు. ఇతర చిన్న పత్రికలలో పనిచేసే రి విషయం చెప్పనే అక్కర లేదు

పెకింగ్ పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు "పూహాన్" ఉదముగా దురదృష్టవంతుడు. అతడు తత్త పరిశోధకుడుగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. అది పూర్వపు స్థితి. పెకింగ్ పెద్దల అగ్రనాయకులకు గురి అయ్యేవరకు అయన పట్టున్న పేరు ప్రతిష్ఠలు అన్నీ ఒక్కసారి మాసిపోయ్యాయి. ఆయన్ను పార్టీ వ్యతిరేకిగా పరిగణించి తీసివెయ్యడం జరిగింది.

...—



దోమలకు వహించనిది

దోమలకు నూనవ రక్తం పీపి.బ్రతికొందరి రక్తం చూసవ వాటికి గిట్టదు. ఈ సామ్యం ఇటీవల శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అనుభవము ఈదోషం గుట్టు వాటికే చేటు లేదన్న దిగ్గి ఆధారము లేకపోతే దోమకాటుకాధ వివారణకొక కొత్త పద్ధతిని సృష్టించాలని శాస్త్రజ్ఞుల ప్రయత్నం.

ఢిల్లీలో రెండవ నానా వస్తు విక్రయశాల

న్యూఢిల్లీ, జులై 24

ఢిల్లీలో సహకార పద్ధతిన ఏర్పాటయ్యే రెండవ నానా వస్తు విక్రయశాల 1965 ఆగస్టు 15 కల్లా ప్రారంభిస్తుంది. కనాట్ ప్లేస్‌లోని రిజెంట్ కమ్యూనిటీస్ భవన లో ఏర్పాటయ్యే ఈ విక్రయశాలను ఢిల్లీ పౌరులు సహకార టోకుశాఖ వారు నడపుతారు.

ఈశాఖవారికి భారత ప్రభుత్వం వాణిజ్యసంస్థల యాజమాన్యాలు యాభయివేల రూపాయలు సమకూరిస్తుంది ఢిల్లీలో మూడు లక్షలు ఆపన్న కాటా మూలధనం మిగిలినది అమిరి వినియోగిస్తారు. మిగిలిన మొత్తం, విక్రయశాలలో అవసరమయిన సరంజామాను సేకరించి అమర్చడానికి రుణంగా లభిస్తుంది. ఇదివరకే ఢిల్లీ పౌరసంఘంవారు ఈవస్తు శాంతాదారులకి యాభయివేలరూపాయలు పన్నుగా ముట్టజెపుతారు.

ఇప్పుడీ రెండవవస్తు విక్రయశాల ఆగస్టు 15 నుంచి పని ప్రారంభించడముతో, ఢిల్లీలో ఇటీవలే ఏర్పాటైన బహుళ ప్రచారదత్త పొందుతున్న బహుళవస్తు విక్రయశాల దగ్గర జనం రద్దీ చాలావరకు తగ్గుతుంది.

వ్యవసాయం విజ్ఞానం:

సాటిలేని సజ్జ

సంకీర్ణ సజ్జ

శ్రీ వాకాటి పాండురంగారావు

ఆంధ్రదేశంలో ఆరుతడి ఎకరాల విస్తీర్ణంలో సజ్జలు వేస్తున్నారు. అయితే మామూలుగా మన రైతులు ఎకరానికి సగటున 700 పౌండ్ల సజ్జలే వేసుకుంటున్నారు. ఇలా చాలా తక్కువగా వేయడం మేలుకంటే నష్టకరం అయితే 1000 1200 పౌండ్ల దగ్గరకాయితే 1500 పౌండ్ల దగ్గరకు విస్తాయి.

కాని ఇపుడు ఒక సరికొత్త సజ్జ రకం వచ్చింది అదే హైబ్రిడ్ కాజా నెం 1 అనబడి (కెహెచ్-1) దీనిని అదే సంకరపజ్జరకం ఇక్రిసాట్ వారు (హైదరాబాదులో) ఎకరానికి 8900 పౌండ్ల ధాన్యం ఇచ్చారు. ఆంధ్రదేశములో సంకరపజ్జ ఇచ్చిన అత్యధికమైన దిగుబడి ఎకరానికి 4290 పౌండ్లు; అత్యల్పమైన దిగుబడి 2840 పౌండ్లు.

అంటే సంకర పజ్జ ఇచ్చే కక్కువ దిగుబడి కూడా మామూలు పజ్జ దిగుబడికి మూడు రెట్లు అధికమన్నమాట.

కనుక సంకరపజ్జను సరైన పద్ధతుల ద్వారా పైరుపేసి మన రైతులు అందరూ అధిక దిగుబడులను పొందిన వస్తువు.

అందుకు మిత్రం తుగ్రేద వివరించిన ప్రకారం పాసుచేసి మీకుకూడా అధిక దిగుబడులను పొందించుకుమ.

సంకరపజ్జ పైరుపని నిరు బాగా పడిపోగంధూమిఅవసరం అటువంటి భూమిని ఎన్నుకొని అరగుళాలు లోతున దున్నండి. పొలము బాగా పదునుకు వచ్చాక మళ్లను తయారు చేయండి.

"హెచ్-కె-1" సంకరపజ్జ విత్తనాలను కిలకైతే పదకడికి విత్తనాలమ్మే వారినుండి కొనండి. ఏపాటిపాటి కొత్తగా విత్తనాలనుకొని చల్లండి. అలాగాని మీరు పండించిన దానినుండి విత్తనాలను తీసుకోకండి

విత్తడం

తిన్నగా పొలములో చల్లేట్లయితే. యెకరాకు 1వ్వర కిలోల విత్తనాలు కావలసి వస్తాయి. అదే పద్ధతిలో విత్తనాలు చల్లేట్లయితే యెకరాకు 1లేక 1వ్వర కిలోల విత్తనాలు చల్లండి.

మీరు కొన్న విత్తనాలు ఇదివరకే ముందుతో కుద్దిలేయబడివుండకపోతే-ప్రతి కిలో విత్తనాలకూ 2.5 గ్రాముల చొప్పున అర్గానోమెర్క్యురియల్ కాలపొడు మందును పట్టించండి.

విత్తనాలకే తిన్నగా పొలములోకి వేయదలచుకొంటే గొర్రుతో ఒక అంగుళంలోతున వరసలలో విత్తండి వరుసకూ వరసకూ మధ్య 18 30 అంగుళాల దూరం వుంచండి విత్తేటప్పుడు చేలలో తగినంత తేమ వుండాలి విత్తిన మూడు నాలుగు నాళాలకు ఆ తర్వాత మొక్కకు మొక్కకూ మధ్య 4 అంగుళాల దూరం వుంచే ట్లుగా అవసరమైన మొక్కలు తీసి పారేసి పైరుని "కలవన" చేయండి. మధ్యలో గనుక ఖాళీలుంటే కొత్త మొక్కలు నాటండి.

నారు పోసినపైరు తిన్నగా విత్తిన దానికంటే మేలు నారుపోయడానికి నాలుగుగుండువెడల్పు, 25 అడుగులు పొడవువున్న మళ్ళను సిద్ధం చేయండి. ఎకరాభూమికి కావలసిన నారు పోయడానికి 8, 4 పెట్ల మడి సరిపోతుంది. నారుపోసిన 25 రోజులకు చేళ నారు మొక్కలు 4 అంగుళాల ఎత్తుదగా ఉన్నాయి. వెంటనే నీరుపెట్టండి.

ఎరువులు వేయడం

ఆఖరు దున్నకంతోటాటు ఎకరానికి 5 టన్నుల కంపోస్టు చొప్పున వేయండి యెకరాకు 40 పౌండ్ల నత్రజని, 80 పౌండ్ల భాస్వరామ్లం మరియు 80 పౌండ్ల పొటాషూ వేయండి. మీ పొలము మట్టిని మీరు పరీక్ష చేయించినట్లయితే ఆ పరీక్ష ఫలితాలను అనుసరించి రసాయన ఎరువుల మోతాదులను నిర్ణయించండి.

వేయవలసిన భాస్వరపు చెరువులూ పోటాష్ యెరువులూ మొత్తము ఒక పాళిగా (విత్తకముందే) వేయండి, పొటాషోటాటు నత్రజని మోతాదు మాత్రమే కొద్దిగా విత్తకముందే వేయండి. దాని పైన మిగతా నత్రజని మోతాదు లో 60 శాతం వారు వాటేటపుడు వేయండి ఈ భాస్వరపు, పొటాష్ యెరువులను మొక్కలకు మూడంగుళాలు యెడముగా మూడంగుళాల లోతున వేయండి విత్తిన పైరు మిగతా నత్రజని యెరువును వర్షాలను బట్టి ఒకటి రెండుదఫాలుగా వేయండి

నీరుపెట్టి పండించే పైరుకు నత్రజని మోతాదు మొత్తంల

గేబన్‌లో భారత రాయబారిగా శ్రీ సిద్ధార్థాచారి నియామకం

న్యూఢిల్లీ, జులై 24

కాంగో (బ్రెజావిల్లి) లో భారత రాయబారిగా ఉన్న శ్రీ వెంకట సిద్ధార్థాచారిని, గాబన్‌లో కూడా భారత రాయబారిగా నియమించారు. శ్రీ చారి భారత విదేశాంగ శాఖలో చేరడానికి ముందు 1945 నుంచి 1948 వరకు సమాచార రేడియో శాఖ తాలూకు ప్రచురణల శాఖలో ప్రాచ్య విభాగానికి అధిపతిగా వుండేవారు.

విదేశాలలోని భారతదేశ కార్యాలయాలలో ఆయన అనేక హోదాలలో పనిచేశారు. 1965 సెప్టెంబరు నుంచి ఈయన కాంగోలో భారత రాయబారిగా ఉన్నారు.

సంగారెడ్డిలో వనమహోత్సవం

సంగారెడ్డి, జులై 24

సంగారెడ్డిలో ఇటీవల వన మహోత్సవం ఘనంగా జరుపబడింది. ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ రాజమౌళి ప్రారంభోత్సవం చేశారు. జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ పి. జగపతిరావు కూడా హాజరయినారు. కలెక్టర్ జిల్లాపరిషత్తు ఆవరణలో ఒక మొక్కను నాటారు. పరిషత్తు అధికారుల కార్టర్లలో మున్సిపాల్టీ చైర్మన్ శ్రీ జగదీశ్వర్, శ్రీ పి. జగపతిరావు తదితరులు దాదాపు వంద మొక్కలవరకు నాటారు.

వ్యవసాయ అధికారి శ్రీ శివరామకృష్ణయ్య మొక్కల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

మెదక్ జిల్లాలో మొత్తం 8 లక్షల మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఏజంట్లు కావలెను

అత్యంత ఆకర్షణీయమైన పద్ధతులపై 1967 సంవత్సరపు మా ఆకర్షణీయమైన మరియు అత్యధునాతనమైన అఫ్ సెట్ క్యాలండర్లకు ఏజంట్లు కావలెను.

సంప్రదించండి -

నారాయణ్ & కంపెనీ

పాత కలెక్టరేట్ భవనం, హైదరాబాద్-2 (ఆం. ప్ర.)

ఫోన్: 46480

మెల్లగా దిగిన ఫోటోగ్రాఫరు!
అమెరికానుండి చంద్రగ్రహంపైకి దిగిన ఫోటోగ్రాఫర్ ఉపగ్రహం చిత్రం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండర్ నోటీస్

పరిశుభ్రమైన వల్ప్యూరిక్ ఆసిడ్ మరియు కాస్టిక్‌సోడా (ఫ్లాక్స్) పరభారాలు దిగువ సూచించిన వారికి డూప్లికేట్‌లో సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

టెండర్ డాక్యుమెంట్లు, వివరణాత్మకమైన స్పెసిఫికేషన్లు చీఫ్ అకౌంటెంట్, జనరేషన్ సర్కిల్, మింట్ కాంపౌండ్ హైదరాబాద్ నుండి కోరబడిన టెండర్ నెట్టు ఖరీదు (వాపసు యివ్వబడదు) సూపరింటెండింగ్ ఇంజనీర్ జనరేషన్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ పేర ఏ షెడ్యూల్డు బ్యాంకుపై సరాసర్డు డిమాండ్ డ్రాఫ్టుద్వారా చెల్లించి పొందవచ్చును. టెండర్ తెరచే తేదీన టెండర్ అమ్మబడదు. టెండర్లు పేర్కొన్న తేదీన సా॥ 8-0 గం॥ వరకు తీసుకొని అదేరోజు సా॥ 4-0 గం॥ కు తెరువబడును.

వరుస సంఖ్య	టెండర్ నెం.	స్పెసిఫికేషన్	తెరిచే తేది	నెట్టు ఖరీదు
1.	SE/ GEN/H/ వర్సెస్ కెమికల్స్/66	17-8-66	రు. 6-12	

(సం) మీర్ అహమ్మద్ హుసేన్ ఖాన్

జనరేషన్, హైదరాబాద్

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయకుమార్ ముఖర్జీ తొలగింపు

కలకత్తా, జులై 24

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అజయ్ కుమార్ ముఖర్జీని ఎం. ఎల్. ఎ. నేడు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యత్వం నుండి తొలగించబడినారు.

వీరిని తొలగించుటకు పార్టీ వర్గీయులు నిర్ణయించినది ఈ సమావేశానికి ముఖర్జీ హాజరు కాలేదు. ముఖర్జీ పార్టీ నిబంధనలను ఉల్లంఘించాడని పార్టీకి అప్రతిష్ఠారీతిలో వ్యవహరించాడని ఆరోపించబడినది.

అమెరికా పైలట్లుయెడల వియత్నాం పౌజుల సత్ప్రవర్తన

పట్టుబడిన పైలట్ ప్రకటన

టోక్యో, జులై 24

ఉత్తర వియత్నాం కూలిన అమెరికా విమానాలకు చెందిన ఒక అమెరికా పైలట్ వియత్నామ్ వారు తమ యెడల దృక్పథంతో మాట్లాడుతున్నట్లు ఒక ప్రకటన చేశాడు.

తాను దిగేటప్పటికే కోపోద్రిక్తులయిన ప్రజలు రాళ్లు, కర్రలు, ఇనుప నెట్లతో చుట్టుముట్టారని అనుకున్నాడు. కాని తనతో తలపడుచుండే పైలట్లనే, తాని తనకు విస్మయం కలిగించే విధంగా వారు తమకోసం కట్టిన కట్టారని అమెరికా పైలట్ ప్రకటించాడు.

తనను వారొక్క దెబ్బకూడా కొట్టలేదని కూడా ఈతడు ప్రకటించాడు.

వీరి పేరు తెమ్స్ కోనర్.

ఈ వార్తను ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ ప్రసారం చేసింది.

పంజాబ్‌లో అవినీతి నిర్మూలన అధ్యయనం

చండీగఢ్, జులై 24

బ్లాక్ మార్కెటింగ్ అధికలాభాలు ఆర్జించడం జీవితావసర వస్తువుల దాచి ఉంచడం మొదలగు నేరాలను పురస్కరించుకొని పంజాబ్‌లో ఇంతవరకు 100 అరెస్టులు జరిగాయి. ఈ అరెస్టులలో ఫిరోజ్‌పూర్ జిల్లాలో 98, లుధియానాలో 78 జరిగాయి.

రష్యాలో శ్రీ మరాజు

మాస్కో, జులై 24

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామరాజు రష్యా పర్యటనకు బయలుదేరివెళ్ళారు. తిరిగి 28 వ తేదీన వీరు మాస్కో చేరుకుంటారు.

యు. పి. ఉద్యోగుల సమ్మె

ముఖ్యమంత్రి విజ్ఞప్తి ఫలించలేదు

లక్నో, జులై 24

జులై 28 వ తేదీన ఆఫీసులకు రమ్మని ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి ఫలించలేదు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ ఆగ్రహపడవలసి వచ్చింది.

ఎంతమంది ఆఫీసులకు హాజరయినారన్న విషయాన్ని మాత్రం ముఖ్యమంత్రి చెప్పలేదు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం

మాస్కో, జులై 28

పాకిస్తాన్ వర్తకాభివృద్ధి సంఘ ప్రతినిధివర్గం ఐదురోజులపాటు మాస్కోలో వుండి, ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు పూర్తి చేశారు. వీరు నేడు స్వదేశము బయలుదేరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండర్ నోటీస్

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లను మరియు ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధానకార్యస్థానముగాగల మెదక్ సర్కిల్ ఆర్. అండ్ బి. సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 3-30 గం॥ లకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

క్రమ సంఖ్య	పనుల పేర్లు	టెండరు కొరకు అప్లికేషన్ స్వీకరించు తేది	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు కాండు ప్రాయ సమయములో చెల్లించవలసిన (సెక్యూరిటీగా) మొత్తము	పనిపూర్తి చేయు కాలపరిమితి	టెండర్ పత్రములధరఅమ్ముకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్లు అమ్ముకపు తేది
1	2	3	4	5	6	7	8	9	10
1.	కరీంనగర్ - వెంకటాపురంరోడ్డుకు మైలు 27/0 నుండి 32/0 వరకు రీసర్ఫేసింగ్ కు రి యు వర్సెస్ డ్రైనింగ్- కరీంనగర్ జిల్లా.	8-8-66	L. S.	3000/-	7½ శాతము బిల్లులలోనుండి యఫ్. యస్ డి. మరియు ఎ. యస్. డి. పాపతు తగ్గించుకొనబడును.	9 నెలలు	10-20	12-8-66	8-8-66 నుండి 11-8-66
2.	,, మైలు 32/0 నుండి 37/0	8-8-66	,,	2900/-	,,	,,	10-20	,,	,,
3.	,, మైలు 37/0 నుండి 42/0	8-8-66	,,	2700/-	.	,,	10-20	,,	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్ముకము పన్నుతో సహా ఏదేని బ్రాంచిలోగాని బ్యాంక్‌లోగాని ఈ దిగువ పద్దులో జమకట్టిన చాలాను చాళలుచేసి పైన వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు సమయములో (ఉ. 9) ఉదయము 10-30 గం॥ నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ్చును.

'U' Remittances - cash remittances & III other remittances. Items adjustable by P. W. D. offices-C-in favour of Executive Engineer R. & B. Karimnagar.

కె. కృష్ణమోహనరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు, (ఆర్. అండ్ బి) మెదక్ సర్కిల్ హైదరాబాద్



రేడియో-టి

మంగళవారము జులై 26

406.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 పండే మాతరం, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 6.40 అం-వా, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 స్వరవల్లరి. విలయ విద్యార్థులు 7-00 కా-వా 7-15 విజయవాడవారి 7.45 సుగం సంగీత 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వారి 9-10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

11 45 ఉన్నత పాఠశాలలకు శాంతి పరివర్తనము 12 05 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము, 1-00 వరిశాబాడి 1-30 అం-వా, 1-40 చిత్రపథ్ పే, 1-50 కా-వా, 2-00 వాతావరణ సూచన. లలితసంగీత్, 2.10 ఉ-వా, 2.20 లేగం అక్తార్ 2 30 ఉన్నత పాఠశాలలకు. 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్టూడియ ప్రకటనలు, 5.3 విజయవాడ వారి 5-10 అం-వా, 5 16 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 5-25 ప్రాంతీయ వార్తలు, 5-35 ప్రస్తుతాంశం, 5-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 కా-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 రేడియోవార్తా వాహిని 7-45 భారతీయ వాయిద్యాస్త్ర పరిచయము ప్రసంగము 7-55 విరామ సంగీతము 8-00 మీరు కోరిన పాటలు 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-40 గాత్రము విలయవిద్యార్థులు 8-55 పార్లమెంటులో నేడు, 9-00 అం-వా 9-10 ఉ-వా, 9-30 విజయవాడ వారి 10-30 అం-వా 10-35 వాతావరణ సూచన, అనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వారి, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వారి, 9 00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

11.45 హైదరాబాద్ ఎ వారి, 12 05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ॥ 12.30 హైదరాబాద్ ఎ వారి, 2-10 నృత్యసంగీతం, 2 20 హైదరాబాద్ ఎ వారి, 3 00 ప్రసార సమాప్తి.

6 12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-30 హైదరాబాదు ఎ వారి 7-00 కా-వా, 7-15 హైదరాబాదు ఎ వారి 9.15 వ్యాఖ్యానము 9 20 విరామ సంగీతం. 9-30 హైదరాబాద్ ఎ వారి 0.35 వాతావరణ సూచన, అనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 3-00 వందేమాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-30 అం-వా, 6-45 సూక్తిముక్తావళి, 6-50 వాద్యగోష్ఠి, 7-00 కా-వా, 7-15 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు), 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 అర్. సుబ్బారావు, వీణ 9-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్టూడియ ప్రకటనలు 5-35 లలితసంగీతం, పురాణకాలక్షేపం 6-00 అం-వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వంటవిధులు, 7.00 కా-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం 7-30 రేడియోవార్తావాహిని 7-45 చిత్రతరంగిణి 8 00 ఉభయ భాషలలోని ప్రేక్షకుల ఉత్తరాలకు జవాబులు 8-15 పోగిపోతున్న పట్టణాలు 8-25 పల్లెపాట 8-30 ఢిల్లీ నుండి రికార్డు, 8-45 విరామసంగీతం, 8 55 పార్లమెంటులో నేడు, 9-00 అం-వా, 9.15 వ్యాఖ్యానం 9-20 విరామ సంగీతము 9 30 పద్మవ్యూహం హరికథ గానం పల్లి సూర్యనారాయణ భాగవతార్ 10-30 అం-వా, 10-35 అనగణమన, ప్రసార సమాప్తి.

జమ్ము, కాశ్మీర్ వివాదం

చర్చించుటకు సమ్మతిస్తే తమ ప్రతినిధులు వస్తారని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన

కొత్తఢిల్లీ, జులై 24

కాశ్మీరు ఒప్పందం ప్రకారము జరిగే అధికార సమావేశాలలో భారత పాకిస్తాన్ విభజనకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించుటకు భారత దేశం అంగీకరించాలని పాకిస్తాన్ కోరింది. ఈవిషయాన్ని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

కాశ్మీరు ఒప్పందం ప్రకారము అధికారుల సమావేశము జరుపుదామని భారత ప్రభుత్వం చేసిన సూచనకు జవాబిస్తూ జమ్మూ-కాశ్మీర్ సమస్యతో పాటు అన్నిటినీ అధికారుల సమావేశంలో చర్చించుటకు వీలుండాలని ఈ విషయంపై భారత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ప్రకటించాలని పాకిస్తాన్ కోరింది.

ఉభయపక్షాల సైనికబలాన్ని తగ్గించాలని కూడా పాకిస్తాన్ సూచించింది

భారత ప్రభుత్వ ఉపరితల ఒప్పందంలో, పాకిస్తాన్ తన ప్రతినిధివర్గాన్ని పంపుతానని తెలియచేసింది.

ఉత్తర వియత్నాంలో నేపాం, భాస్వరబాంబుల ప్రయోగం

అమెరికా చర్యలను ఖండించుమని శాంతిశాసనకులకు విజ్ఞప్తి

సింగపూర్, జులై 24

తమ దేశంమీద అమెరికా వారు విచక్షణా రహితంగా బాంబుల వర్షం కురిపించుచేశారు, నేపాం, భాస్వరం, ఇనుపముక్కలున్న బాంబులు వేస్తున్నారని ఉత్తర వియత్నాం విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

గురిపెట్టి పౌరులక్ష్యాల మీదనే బాంబులు వేస్తున్నమన్న అమెరికా వారిమాట అసత్యమంటూ, ఇరిగేషన్ ప్రాజెక్టులు డైక్కు ఫార్మరీలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు, విద్యాలయాలు, వైద్యశాలలు ఇత్యాదులపై బాంబులువేసి నాశనంచేయటమేకాక ఆకస్మికపు మృతి అమెరికా పరిగట్టుకొని దాడులుజరుపుతున్నదని ఈ ప్రకటనలో వివరించారు

ఇండోచైనా అంతటికీయుద్ధాన్ని విస్తరింపచేయుటకు అమెరికా ప్రయత్నంచేస్తున్నట్లుఇందుకు తొలిచర్యగా లావోస్‌లో తమ కాపేదార్లను ప్రవేశపెట్టి కంబోడియాపై విధ్వంసకాండ జరుగుచూస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతి కాముకులూ, న్యాయము కొరకు పరంపరా అమెరికా చర్యలను ఖండించాలని ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గఫార్‌ఖాన్ పఠాన్‌స్తాన్ నినాదంలో మార్పు

భారతీయ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఖాన్ వివరణ

కొత్తఢిల్లీ, జులై 24

శాంతియుతముగా పఠాన్‌స్తాన్ సమస్యను పరిష్కరించుమని పాకిస్తాన్ అధ్యక్షుడికి వాస్తానుని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ భారతీయ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

శాంతియుతముగా దాన్ని సాధించటము సాధ్యంకాకపోతే ఏమిచేయాలో ఆలోచిస్తామని వీరు చెప్పారు.

స్వతంత్ర పఠాన్‌స్తాన్ నినాదాన్ని వీరు వదలుకొన్నట్లు వారిమాటల వల్ల ఊహించబడుతున్నది. స్వయం పరిపాలన ఇస్తే చాలునని విదేశ రక్షణ వ్యవహారాలు పాకిస్తాన్ నిర్వహించవచ్చని వీరన్నారు.

"భారత స్వాతంత్ర్యము కొరకు మేము పోరాడాం. ఇకముందు మా హక్కుల సాధనకు సహాయపడాలి" అని గఫార్‌ఖాన్ అన్నారు.

కాశ్మీరు సమస్యపై విలేకరుల ప్రశ్నలకు సమాధానము చెబుతూ కాశ్మీర్ ప్రజలను ఒప్పించగలిగితే ఆ సమస్యను మీరు ఏవిధముగానయినా పరిష్కరించవచ్చని అన్నారు. ప్రశాంతముగా ఆ సమస్య పరిష్కారం కావటానికి పాకిస్తాన్ వైఖరి అంతగా తోడ్పడదని కూడా వీరన్నారు.

5వ మహత్తర వారం

కొత్త ప్రింటు

తుంజలి సినిమాలో హైదరాబాద్

ఆటలు: 1.45, 6.45, 9.30

6వ సంయుక్త వారం

సీతారామాంజనేయ పిక్చర్స్ వారి

సంగీతలక్ష్మి

(తెలుగు)

తారా: ఎన్. టి. రామారావు, ఎన్. వి. రంగారావు, నాగభూషణం, అమ్మ, ఎల్. విజయలక్ష్మి, సూర్యకాంతం, రమణారెడ్డి.

దర్శకత్వం: గీడుటూరి సూర్యం

సంగీతం: ఎస్. రాజేశ్వర్ రావు

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు

రామా వరంగల్ — అశోక్ నిజామాబాద్

నాగేశ్వర్ - కొత్తగూడెం

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

6వ సంయుక్త వారం

అంటనగరాల ప్రేక్షకుల నాకర్షించు మన్న చిత్రం.

సత్యన్ బోస్:

మేరేలాల్

దర్శకత్వం: సత్యేన్ బోస్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 3-30, 9-30

మరియు స్టేట్ - వరంగల్ — భాగ్యలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

17వ మహత్తర వారం

శ్రీ కలర్ పిక్చర్స్

అగ్గిబరాటా

(తెలుగు)

తారా: ఎన్. టి. రామారావు, జగ్గయ్య, వి. విజయలక్ష్మి, రమణారెడ్డి, రాజబాబు (కొత్త ఫిట్టు), సుజాత (కొత్త ఫిట్టు).

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30

మరియు ప్రకాశ్ నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

అ ద్భు త ం

అశోక్ బిజాల్, సినిమా బాబాద్

ఫోన్: 74815

ప్రతి రోజు

ఉ॥ 10-15 కు

ప్రత్యేక ఆట

దేవాంతకుడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

తారా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి.

దర్శకత్వం: సి. పుల్లయ్య

రేట్లు: 50 పైసలు, 60, 1/- 1-40, 1 80.

వస్తున్నది

అనగనగా ఒక రాజు

26వ మహత్తర వారం

శ్రీ కళా పిక్చర్స్ వారి

పరమానందయ్య శిష్యులు కథ

(తెలుగు)



దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల

తారా: యన్. టి. రామారావు, పద్మశ్రీ, జి. కాగయ్య (తొలి. విజయలక్ష్మి, లోకనాథ్.

110 వ రోజు

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30

మరియు

భాస్కర్ సర్లాండ — భారత్ మహబూబ్‌నగర్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

తారా: మీనాకుమారి ధర్మేంద్ర, శశికళ, లలితాపవార్, మన్ మోహన్ కృష్ణ, లీలాచిట్నీస్ వగైరా.

నౌరంగ్, ప్రభాత్, ఆషా — అనురాధా

హైదరాబాద్ — సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.45, 6.00, 9.3

ఆటల సమయాలలో అదనపు బుకింగ్ కలదు

ప్రత్యేకాకర్షణ పోపాల్ పర్యటన ప్రత్యేక ఫీచర్ ప్రదర్శించబడును.

ఆటలు 2-3 6-0, 9 45

మహబూబ్‌నగర్ వార్తలు

(గోలకొండ ప్రతిక విలేఖరి)

జనసంఘ్ ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్, జులై 24

కొన్ని మాసములనుండి మహబూబ్ నగర్ జిల్లాలో భారతీయ జనసంఘ ప్రచారం జరిగించబడి ఆయా

ఫూల్ బోర్ పత్తర్ లో

అదనపు ఆకర్షణ

యు. ఎస్. & యు. ఎస్. ఒకు

పోప్ పర్యటన

ప్రభాత్ హైదరాబాద్

వేళల గుర్తుంచుకోండి: 2-15, 6-30, 9-30

పేటమండి గురువారం నుండి ప్రతిరోజు మా 11-30 కు

ప్రత్యేక ఆట:

మాయల మారి (తెలుగు)

రా: ఎ. వాగేశ్వరరావు, అంజలీదేవి.

కమల్ - హైదరాబాద్

శాఖాశాఖలలో శాఖాశాఖ సంఘాలు ఏర్పాటు చేయబడినవి ఈనెల 29వ తేదీన భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయగారు ఇచ్చటికి విచ్చేశారు. ఈ సందర్భములో మున్సిపల్ టౌన్‌హాల్లో బహిరంగసభ గావించబడినది. సగము 8 గంటలు కార్యకర్తల సమావేశము జరిగిన తర్వాత 5 గంటలకు పత్రికా విలేఖరుల సమావేశము జరిగినది. ఈ సందర్భమున ఉపాధ్యాయగారు విలేఖరులు వేసిన ప్రశ్నలకు జవాబిస్తూ రాబోవు సాధారణ ఎన్నికలలో భారతీయ జనసంఘం 350 వరకు పార్లమెంటు స్థానాలకు పోటీ చేయగల దనియు రాష్ట్ర శాసన సభలకు కొన్ని రాష్ట్రాలలో తమకు సంపూర్తి అవకాశము కలదనియు మహబూబ్‌నగరము జిల్లాలో సగానికిసగము స్థానాలకు జనసంఘము పోటీ పడగలదని తెలిపారు

సాయంకాలము 6 గంటలకు బహిరంగసభ కార్యక్రమము ప్రారంభమైనది. వివిధ సంస్థల పక్షాన వ్యక్తుల పక్షాన శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు పుష్పమాలలు వేయబడినవి. తర్వాత శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ యల్. వి.యం. శర్మ పరిచయం గావించారు తర్వాత శ్రీ ఉపాధ్యాయగారు ప్రసంగిస్తూ భారతీయ జనసంఘ స్వరూపము దాని ధ్యేయము అది సాధించదలచిన రాష్ట్రీయవాంఛ వర్తమానములో ప్రభుత్వము గావించుచున్న లోపాలను వివరిస్తూ దాదాపు రెండు గంటల వరకు ఉపన్యసించారు.

మన్నెంకొండ క్షేత్రానికి బస్సు సౌకర్యము

మహబూబ్‌నగరమునకు పదిమైళ్ల దూరములోగల మన్నెంకొండ రామస్వామి క్షేత్రానికి యాత్రికుల సౌకర్యార్థము ప్రతి శనివారము బస్సు సౌకర్యము ఏర్పాటు చేయబడినట్లు దేవస్థానం కమిటీ సభ్యుని ద్వారా తెలిసినది. ఈ బస్సు రాపోకల సమయము మహబూబ్‌నగరం నుండి ఉదయము 7 గంటల 40 నిమిషాలకటి,

నేడే చూడండి: నేడే చూడండి:

బసంత్ హైదరాబాద్ అలంకార్ నిజాం బాద్ శ్రీనివాస్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఆటల సమయములయందు అడ్వాన్సు బుకింగ్ కలదు.

నగరంలో కూడా త్వరలో నానావస్తు విక్రయశాల ప్రారంభం

హైదరాబాదు, జులై 24

దేశంలోని పెద్దనగరాలలో నానావస్తు విక్రయశాలల (డిపార్టుమెంటల్ స్టోర్సు) ప్రారంభించాలనే పథకం, కిందట్వరలోనే హైదరాబాదు విజయవాడలలో ఈ స్టోర్లు నెలకొల్పబడ్డారు.

ఆగస్టు మొదటివారంలో ఈ వస్తు విక్రయశాలను ఆబిడ్స్ సర్కిల్ వద్ద ప్రారంభించగలరని అనధికార సమాచార రిపోర్టర్ శ్రీ యస్. పేములు వెల్లడించారు.

50 వేలకు పైగా జనాభా వున్న పట్టణాలలో మొత్తము 8 కే దగ్గ నానావస్తువుల స్టోర్లు ప్రారంభిస్తారు వాటిలో రెండు పెద్దవి అక్షరాలలో మిగతా నానావి 1967 మార్చిలోగా క్రమంగా నెలకొల్పుతారు

ఈ విక్రయశాలల్లో అమ్మబడే వివిధ వస్తువులు మిగతాచోట్లకంటే తప్పనిసరిగా చౌకగా లభించే ఏర్పాట్లు వుండగలవని తెలుస్తున్నది.

10 గంటల 45 నిమిషాలకు రెండవది బయలుదేరునుమన్నెంకొండనుండి తిరిగి రావటము సాయంకాలము 4 గంటల 8 నిమిషములకు రెండవది రాత్రి 8 గంటల 20 నిమిషాలకు ఈక్షేత్ర ప్రధాన దేవత కోదండ రామస్వామి కొన్ని సంవత్సరముల నుండి దేవస్థాన కమిటీవారు, పూజారి కలసి వెంకటేశ్వరస్వామియని ప్రచారంగావించి గుట్ట కింది భాగములో అలువేలమ్మగా అమ్మవారిని ప్రతిష్ఠించి రెండవ పురుషార్థాన్ని పాడించుకొనుచున్నారు

భూదానభూమిపయి రక్షిత కౌలుదారుపంట ఉ వ్యక్తి ఆక్రమణ

మహబూబ్‌నగరము వకు రెండుమైళ్ల దూరములోనున్న పాలకొండ అను గ్రామములో 1959 సంవత్సరములో భూదానము గావించబడిన భూమిపై 1965 సంవత్సరములో పదు సంవత్సరాల తర్వాత రక్షిత కౌలుదారునటుకు తహసిల్ కార్యాలయములో కేసు బయాయించి పటుకారి బాలయ్య అనే వ్యక్తి ఆక్రమించినట్లు తెలిసినది. ప్రస్తుతము ఈకేసు కలెక్టర్ కార్యాలయములో విచారణలో నున్నట్లు తెలిసినది శ్రీ పిట్టా బాలయ్య అనువ్యక్తి ఈ భూమిపయి రక్షిత కౌలుదారుగా నుండగా పటుకారి బాలయ్య రక్షిత కౌలుదారుగా కేసు విచారణకు మున్నది. పేరు మార్చుటకు తహసిల్ కార్యాలయ కనిమండి రికార్డు చేయించబడినట్లు తెలిసినది.

ఆర్యసమాజ ప్రతినిధుల సమావేశం

ఈనెల 17వ తేదీన స్థానిక సూర్యాధి ఆలయములో ఆర్యసమాజ ప్రతినిధుల సమావేశం జరిగినది. జిల్లాలో అయా తాలూకాల నుండి పదమంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయినారు. ఆర్యసమాజ ప్రతినిధులు పండిత నరేంద్రజీ, శ్రీమాన్ రుద్రదేవు రామచంద్రరావు కల్యాణి మొదలగు ప్రముఖులు విచ్చేశారు.

ఈ సమావేశములో జిల్లాలో భవిష్యత్తు కార్యక్రమానికి ఒక ప్రణాళిక రూపొందించబడినట్లు తెలిసినది.

జిల్లా కాంగ్రెసు కార్యాలయము స్థానిక ఆర్యసమాజ భవనంలోనుండుట వల్ల జనసంఘానికి వెంటనే యాభయ్ రూపాయల కిరాయి వసూలు చేయవలయునని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

స్థానిక మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఈనెల 19వ తేదీన జరపబడి కిందివర్గ సభ్యులు ఎన్నుకోబడినారు

అధ్యక్షులు మాస్టర్ కె. శివన్ జీ, ఉపాధ్యక్షులు కె. రమణమోహన్ రెడ్డి, కార్యదర్శి యు. బుచ్చిరెడ్డి, సం. కార్యదర్శి లిల్లా, కాలక్షేప సహాయ కార్యదర్శి లక్ష్మణమూర్తి, క్రీడా కార్యదర్శి సుభాన్.

అయిదుగురు ఇతర సభ్యులున్నారు

ఆధునిక కవిచక్రవర్తి బాలగంగాధర తిలక్

నగరసభలో ప్రముఖుల శ్రద్ధాంజలి

హైదరాబాదు, జులై 24

ఆధునిక కవిశేఖరులు శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ ఆకస్మిక మృతికి సంతాప సూచకంగా శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో నివ్వ సాయంత్రం సభ జరిగింది. పలువురు పురప్రముఖులు, సాహిత్యవేత్తలు హాజరైన ఈసభలో తిలక్ మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపే తీర్మానం సర్వగీవంగా ఆమోదించబడింది. తీర్మానం ప్రతిని తిలక్ సోదరులు శ్రీ దేవరకొండ పార్థసారథిగారుఅందుకున్నారు

సభాధ్యక్షత వహించిన సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు శ్రీ శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ స్వర్గీయ బాలగంగాధర తిలక్ కవితా శైలి అనన్య సామాన్యమైనదని, అది తెలుగు కవితాశాఖకి మాత్రమే పరిమితమైనది కాదు యావద్భారత, యావత్ప్రపంచ ప్రజాతి గర్వించగల సామర్థ్యం కలదని ప్రశంసించారు. ఆధునిక తెనుగుకవితాశాఖకి అంతర్జాతీయ ప్రతిష్ఠ నవాటికైనా లభిస్తే అది ఆయన రచనవల్లనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తేనెలూరించే తియ్యనితనితత్వం తెప్పడమే కాక, తిలక్ కథానిక, వాటకం మొదలగు అనేక సాహిత్య రంగాలలో తమ విశిష్ట ప్రతిభను వెల్లడించాడని, ఆయన మరికొంతకాలం వుంటే సాహిత్యానికి ఎంతో పుష్టి చేకూరేదని శ్రీ పాద పేర్కొన్నారు

శ్రీ కుందుర్తి మాట్లాడుతూ తిలక్ తో తమకు పాతికేండ్లనుండి పరిచయం వున్నదని, శ్రీ శ్రీ అనంతర కవుల్లో ఆయన అగ్రేసరుడని పేర్కొన్నారు. ప్రేమ కవితాన్ని, అభ్యుదయకవితారీతులనూ ఆయన సమాన ప్రతిభతో నిర్వహించాడని, రచనవచనగేయరూపములో ప్రేమ కవితాన్ని మనోహరముగా చెప్పగలిగాడని అన్నారు. వచనగేయ కవితారూపం అన్ని రసాలనూ ఆకర్షణీయంగా ఒప్పించగలిగి వస్తుదేనిలుస్తుందని, తిలక్ వంటివక్తుల్లువల్లనే అది సాధ్యమవుతుందని, ఆయన అకాల మరణం వచనగేయోద్యమానికి తీరని లోటని కుందుర్తి అన్నారు. మరికొన్నేటికి ఆధునిక కవులలోని అయోమయత లేకుండా, తిలక్ కవిలోని స్పష్టతనూ, గాంభీర్యతనూ నుండేళ ప్రజలు వ్యక్తిని కుండుర్తి ప్రశంసించారు.

డాక్టర్ అరిపిరాల విశ్వం ప్రసంగిస్తూ తిలక్ కవిగా ఎత్తగొప్పవాడో మనిషిగా అంతమంచివాడని అన్నారు. జగత్తుకు సందేశము ఇవ్వవలసిన కవి మరిపిని ముంచివైపుకు పురోగమించజేయవలసిన కవి ముదుతాను మంచివాడై మానవతాదృక్పథాన్ని పెంపొందించుకోవడం అవసరమనీ, తిలక్ అటువంటి సత్పురుషుడనీ పేర్కొన్నారు.

శ్రీయుతులు అబ్బూరి గోపాలకృష్ణ, వరిగి రాధాకృష్ణగారలు తిలక్ రచనలను సభికులకు చదివి వినిపించారు.

సభాప్రారంభంలో భాషానిలయం ఉపాధ్యక్షులు డా. బి. రామారావుగారు సభాసదులకు స్వాగతంచెప్పారు. సహాయ కార్యదర్శి శ్రీ అక్కిరాజు జగన్నాథ్ రావుగారి వందన సమర్పణతో సభా కార్యక్రమం సమాప్తమైంది.

ఢిల్లీ ఆంధ్రుల సంతాపం

శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ మరణవార్తని విన్నిస్తులయిన ఢిల్లీలోని తెలుగుసాహితీ ప్రియులు జులై 17వ అబ్బూరి వరద రాజేశ్వరరావు గారింట్లో సమావేశమయి తమ గాఢ సంతాపాన్ని తెలిబుచ్చారు.

తిలక్‌తో తమ చిరకాల పరిచయాన్ని వరద రాజేశ్వరరావు వివరించారు మరెవరయినా అయితే, పల్లెటిటో లోపం సిటిలో తెగబడేవారని, తిలక్ అనని చెయ్యలేనీ ఆకీర్తి కాంక్ష లేమి ఆసిస్టెయారిటీ తిలక్‌లో గొప్ప గుణాలు అన్నారు రాజేశ్వరరావు. తిలక్ రచనా వైశిష్ట్యానికి తగు అవకాశ మివ్వగల ఒకపెద్ద కావ్యాన్ని రచించమని తాను మాటిచ్చానని, అందుకేడు అంగీకరించాడని కాని ఈ లోగా విధి కన్నెర్రజేసిందని రాజేశ్వరరావు చెప్పారు.

తిలక్ కవితాఖండికలు కొన్నింటిని ఒక కథనూ ఇంగ్లీషు హిందీ తెలుగు ఇత్యాది భాషలలోకి అనువదించాలి మంచి అని శ్రీ రావు సూచించగా సభ్యులు ఆమోదించారు.

వ్యక్తిగతమైన పరిచయం లేకపోయినా సుకవితనూ, సుకుమారిమూ అయిన తిలక్ రచనలు చదివి ఆయన తనకెంతో దగ్గిర వాడయినట్లు అనుకునేవాడిని అన్నారు శ్రీ కాశాతి పాండురంగరావు.

మన ఇద్దరిమధ్యా జీవితానికి మృత్యువుకూ ఉన్నంత దూరం అయినా మనఇద్దరిమధ్య అకరవారదోఅంటూ తిలక్ సంస్మరణార్థం జ్ఞాపకాలను ఎత్తిచదివారు శ్రీ ఏ. మురళీధర్.

శ్రీ తిలక్ రచనలను సంతలంగా ప్రచురించడానికి ఒక ప్రముఖ తెలుగు

పాఠశాలలకు శాంతిదళాల తోడ్పాటు

వర్ధమాన దేశాలలో

వాషింగ్టన్, జులై 24

అమెరికన్ శాంతిదళాలద్వారావర్ధమాన దేశాలలో వెయ్యి రెండుగదుల పాఠశాల నిర్మాణానికి తగినన్ని వితరాలను అమెరికన్ పాఠశాలలు పోగు చేయగలవని శాంతి దళాల డైరెక్టరు జాక్‌హుడ్ బాహన్ అభిప్రాయపడ్డారు.

అప్పుడే 24 దేశాలలో 110- పాఠశాలల నిర్మాణము జరుగుతున్నదని, వీటిలో కొన్ని పూర్తయినాయనీ శ్రీ బాహన్ మంగళవారము వాడుసెనేటు విదేశీ వ్యవహారాల ఉపసంఘము విచారణలో తెలిపారు. పాఠశాలలకు పాఠశాలలే సహాయపడే ఈ కార్యక్రమము రెండుసంవత్సరాలనుంచి అమలుజరుగుతున్నది.

వర్ధమాన దేశాలలో వెయ్యి పాఠశాలల నిర్మాణానికి వీలుగా ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేయవలసిందిగా పెసిడెంట్ జాన్సన్ శాంతి దళాలను కోరినట్లు శ్రీ బాహన్ చెప్పారు.

జూలై మొదటి తేదీతో ప్రారంభమయిన ఆర్థిక సంవత్సరములో వర్ధమాన దేశాలలో శాంతిదళ కార్యక్రమాల కొనసాగింపుకు గాను 11 కోట్ల 21 లక్షల డాలర్లు మంజూరుకు ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా కోరటానికి శ్రీ బాహన్ సెనేటు ఉపసంఘాన్ని కల్సుకొన్నారు.

పాఠశాలలకు పాఠశాలలే సహాయం చేసే కార్యక్రమం కింద "ఒక వర్ధమాన దేశములో ఒక స్కూలు భవనం నిర్మాణానికి అవసరమయ్యే కొన్ని రకాల నిర్మాణ సామగ్రి కొనుగోలుకు అయ్యే ఖర్చుతోపాటు అమెరికాలో పరోక్ష స్కూలు నిధి పోగు చేస్తుంది" అని చెప్పారు శ్రీ బాహన్. స్కూలు భవనం ప్లాను నిర్మాణం వగైరాల విషయాలను ఆదేశంలోని వారే చూచుకొంటారు.

ఈ కార్యక్రమములో శాంతి దళాలు "స్కూలుభవనాలు నిర్మించుటకు దలచుకొన్న దేశాలకు ఆమె కానుంచి సహాయం ఏర్పాటు చేసే పనులు చేస్తుంది" అని చెప్పారాయన.

కార్యక్రమాన్ని వివిధ విషయ కార్యక్రమం లో పాఠశాలకు - పాఠశాలలు సహాయంచేసే కార్యక్రమం ఒకభాగం ఇందులోని మరొక అంశం ప్రెసిడెంటు జాన్సన్ అంతర్జాతీయ విద్యా ప్రజారోగ్య కార్యక్రమాలు గురించి కాంగ్రెసుకు పంపిన సందేశములో మాదించినట్లు - శాంతి దళాల విస్తరణము. ఈ ప్రతిపాదన ప్రకారం - ఇతర దేశాల నుంచి సుమారు 500 మంది కార్యకర్తలు అమెరికా వచ్చి ముఖ్యముగా అమెరికన్ హైస్కూళ్లలో విదేశీ భాషలు బోధిస్తారు అని శ్రీ బాహన్ చెప్పారు.

ఇట్లా వచ్చేవారిలో హెచ్చుమందికి కాసా ఆధ్యాపకులుగా నియమించబడి జరుగుతుందని ఒకప్రశ్నకు జవాబుగా శ్రీ బాహన్ చెప్పారు.

"ఈ కార్యక్రమం కింద మనము శాంతి దళాలను పంపుతున్న దేశాల వారు తమ కార్యకర్తలను మన దేశానికి పంపటానికి అవిధంగా ఆ దేశాల ప్రజల మధ్య, అమెరికా - తదితర దేశాలమధ్య సద్భావసేతువులు నిర్మించుకోటానికి ఈ కార్యక్రమం గొప్పఅవకాశం కలిగిస్తుంది" అన్నారు శ్రీ బాహన్.

1966 సంవత్సరాంతానికి ఇండియాలో పౌర వ్యవసాయ కార్యక్రమాలలో 1100 మంది అమెరికన్ శాంతిదళకార్యకర్తలు పనిచేస్తుంటారు; అని కూడా చెప్పారు శ్రీ బాహన్.

గత మే నెల వరకు విదేశాలలో పనిచేసే అమెరికన్ శాంతిదళ కార్యకర్తల సంఖ్య 2 0 0 అయింది. ఈ 20 వేల మందిలో చివరి కార్యకర్త మే నెలలో ఆఫ్ఘనిస్తాన్ లో పని చేయటానికి వెళ్లాడు ఈ నెలాఖరుకు విదేశాలలో రెండవ సంవత్సరాల కార్యక్రమం పూర్తిచేసుకొని అమెరికా తిరిగివచ్చిన శాంతిదళ కార్యకర్తల సంఖ్య 10వేలు అవుతుంది, అన్నారు శ్రీ బాహన్.

రోడ్డు రవాణా పరిశ్రమపై అధిక పన్ను

అభివృద్ధికి ఆటంకంగా వున్నాయని శ్రీ కాశాతి విమర్శ

బొంబాయి జులై 24

ప్రస్తుతం దేశంలో రోడ్డురవాణా పరిశ్రమ ప్రత్యేకించి ప్రతికూలపరచినదనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా విధానాలు, దీనికి సంబంధించిన చట్టాలు విధానాలు మారుతోపోతే ప్రవాణా శాఖలకు పాత చట్టం కష్టమనీ ఇండియన్ ఆటో లోకోమోటివ్స్ సంస్థ అధ్యక్షులు ప్రభుత్వ పారిశ్రామికవేత్త అయిన శ్రీ జె. ఆర్. డి. కాశాతి అన్నారు

రైలులో ఒక్కటన్న రవాణాకు ఎంత సొమ్ము వసూలుచేస్తున్నారో రోడ్డుమీద రవాణాకయ్యే సరుకుమీద అంతపన్ను వేస్తున్నారని శ్రీ కాశాతి వివరించారు.

లారీ ఆపరేటర్లు ఒక లారీమీద సంవత్సరానికి పన్నుల రూపములో పదకొండు వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారనీ, ఇందులో రు. 7,500 డీజిల్ ఆయిల్ మీదనే చెల్లించవలసి వస్తున్నట్లు వివరించారు. మోటారు వాహనాల ఉత్పత్తి లక్ష్యంప్రకారం జరుగుటలేదనిచెబుతూ మూడవ ప్రణాళికా కాలంలో అనైవేల వాహనాలను ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యమైతే 84,00 మాత్రమే ఉత్పత్తయినవనీ లక్ష్యంలో 57 శాతం మాత్రమే నెరవేరిందనీ శ్రీ కాశాతి అన్నారు

ప్రమరిదాలయం పూనుకోవడం చాలా సముచితమైన కార్యక్రమని సభ్యులు అన్నారు. వారు శ్రీ కిలక్ అకాల మరణపట్ల తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ఈక్రింది తీర్మానం చేశారు.

ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో పురుడు జీవనాన్ని ప్రతిపాదించిన రెండవతరములో శ్రీ తిలక్ అగ్రశ్రేణి కవి. దీని రచయిత ఆతడు గతరెండు దశాబ్దాలుగా సమకాలీన సాహిత్యక్షేత్రములో అపూర్వముగా కృషిచేశాడు. వయస్సులో చిన్నవాడయినా తన ప్రయోగాత్మకమైన రచనల ద్వారా తెలుగుదేశంలో అనేక తరుణ రచయితలకు మార్గదర్శకుడయ్యాడు. అకాల మరణ తెలుగు సాహిత్యానికి తీరని లోటు ఆతని కుటుంబానికి మా సంతాపాన్ని తెలియపరుస్తున్నాము.

మంచిర్యాలలో విద్యుత్ కొరతవల్ల ప్రజల ఆందోళన

(మా విలేఖరి)

మంచిర్యాల, జులై 24

మంచిర్యాలలో పాదాపు పారము రోజులనుండి విద్యుత్ సప్లయ్ లేక ప్రజలు విపరీతమైన బాధలకు గురియగుచున్నారు. వ్యాపారస్తులకు పర్మిట్లు ఇచ్చినా ధర గిట్టుబాటు కావడములేదని అందువల్ల విద్యుత్ము లేకపోతున్నామని చెబుతున్నారు. పరంగోలాలనుండి విద్యుత్ము దొరకక కార్మిక జనము బాధపడుచున్నది. ఈ విషయము వెంటనే జిల్లా అధికారులకు తెలిపి గ్రామముల ద్వారా తెలియపరచడము జరిగినా ఇంతవరకు ఎలాటి చర్య తీసుకోలేదు. జిల్లా ప్రభుత్వాధికారులు ఈవిషయములో తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా మండల కాంగ్రెసు అధ్యక్షులు యస్. యల్. శాంతం బి. యల్. టి యు.సి. కార్యదర్శి రఘురాములు కోరారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నారు.

1970-71 సంవత్సరానికి 10,000 మంది 120 000 వరకు వాహనాలను ఉత్పత్తి చేయాలన్నది కాల్గల ప్రణాళిక లక్ష్యం కాస్తవమైనది కాదని వారు.

పారిశ్రామిక వివాదాల చట్టానికి సవరణలు

న్యూఢిల్లీ, జులై 24

కార్మికవ్యాయస్థానాలు ట్రిబ్యునళ్ళు, జాతీయ ట్రిబ్యునళ్ళు అధికారాలను విస్తృతం చేయడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ తలపెట్టింది పారిశ్రామిక కార్యక్రమాలను అర్థరహితం చేసిన సందర్భాలలోనూ పని నుండి తొలగించిన సందర్భాలలో తగిన పరిహారము యివ్వడానికి వీలుగా ఈ చర్య తలపెట్టబడింది. ఇందుకను గుణముగా 1947వ సంవత్సరపు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించడానికి ఒక ముసాయిదా బిల్లురూపొందించబడింది. ట్రిబ్యునళ్ళు వివాదాల విషయములో తీర్పు యివ్వడానికి అత్తరప్ ఉత్తర్వులను సమీక్షించి, అంతకంటె తక్కువ చర్య పరిపోతుందేమో నిర్ణయించడానికి అవకాశం కలిగిస్తాయి. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ విషయములో అధికారములేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి వీలుగా కూడ ఈ చట్టం సవరించబడుతుంది.

ఈ క్రొత్త సీమెన్స్ రేడియోతో సంగీతము యొక్క ఆనందమును పొందండి

SIEMENS INDIA

మోడల్ 651-ఎస్ డబ్లు (ఎసి): రూ. 415.00

* ఎక్సయిట్ డ్యూటీతో సహా. ఇతర పన్నులు అదనము.



ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
సీమెన్స్ ఇంజనీరింగ్ అండ్ మేన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్. మోడరన్ ఎలెక్ట్రానిక్స్, ట్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్. (ఆంధ్రప్రదేశ్)

Bensons/I-SE-162-TB

శ్రేష్ఠమైన పొగాకు,



శ్రేష్ఠమైన రుచి

చార్మినార్ యొక్క విలువైన,

ముదురు గోధుమ రంగు పొగాకు కోసం చూడండి



చక్కనినుపొనన .... అద్వితీయమైనరుచి. ప్రత్యేకమైనది, మూడుసార్లు పక్వముచేయ బడినది అయిన పొగాకు వాటిని చార్మినార్ కుయిస్తున్నాయి. అవి దానిని భారతదేశములో నూరు కోట్లు అక్షరమయ్యే మొట్టమొదటి సిగరెట్టుగాను... మరియు ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మకమయ్యే సిగరెట్లలో ఒకటిగా చేశాయి!

చార్మినార్ యొక్క సంపూర్ణమైన దివ్యమైన రుచిని 10 సిగరెట్లకు కేవలం 20 పైసలతోనే (స్థానికపన్నులు అదనము) ఆనందించండి!

అద్వితీయమైనది చార్మినార్
ఇండియాలో ఘనతవహించిన సిగరెట్

వజీర్ సుల్తాన్ తయారి

29-7-66 శుక్రవారం 2-30కు మ్యాట్నీతో విడుదల

హాస్యం, కరుణ, శృంగారాలతో ముప్పిరిగొనే కథావంవిధానంతో తలూపించే సంగీతంతో ఎల్లరూ చూసి తీరవలసిన వినోద చిత్రం.

ఎ. వి. ఎమ్స్: * సర్వార్ సుందరం *

(తెలుగు)

దర్శకత్వం: కృష్ణన్ పంజు
సంగీతం: పామర్తి

రా: కె. ఆర్. విజయ (పరమానందయ్య శిష్యుల కథ ఖ్యాతి), ఎస్ వి. రంగారావు, హాస్యచక్రవర్తి థాయ్‌నగేష్.



సాగర్ హైదరాబాద్ * అంజలి నిజాం బాద్

ప్రతిరోజు 3 ఆటలు 2.30, 6-00, 9-30

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by M. Narothama reddy M A. for the Golkonda Publications, Ltd at Golkonda printing press Hyderabad (A.P.)